RNI Regd. No. TELTEL/2023/86207

# గరుడ వార్త

తెలుగు దినపత్రిక

www.garudavarthanews.com
www.garudavarthanews.in

మేడ్చల్ మల్కాజ్గిరి | సంపుటి : 2 సంచిక : 108 | మంగళవారం, మే 28, 2024 | పేజీలు : 4

## ముగిసిన గ్రాడ్యుయేట్ ఎంఎల్ సి పోలింగ్

హైదరాబాద్: ఖమ్మం-నల్లగొండ-వరంగల్ పట్టభద్రుల ఎంఎల్ సి ఉప ఎన్నిక పోలింగ్ ముగిసింది. ఉదయం 8.00 గంటలకు ప్రారంభమైన పోలింగ్ సాయంత్రం 4.00 గంటలకు ముగిసింది. అయితే క్యూలైన్ లో మిగిలి ఉన్నవారికందరికీ ఓటేసే అనుమతిచ్చారు. మూడు ఉమ్మడి జిల్లాల్లో 34 అసెంబ్లీ స్థానాలకు పోలింగ్ జరిగింది. ఓట్ల లెక్కింపు జూన్ 5న జరుగనున్నది. మూడు జిల్లాల్లో మొత్తం 463839 మంది ఓటర్లు ఉండగా, 605 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఈ ఎన్నికను బ్యాలెట్ పేపర్ ద్వారా నిర్వహించారు. బరిలో మొత్తం 52 మంది అభ్యర్థులున్నారు.

# తెలంగాణ చిహ్నం, గీతంపై సీఎం రేవంత్ ఫోకస్

హైదరాబాద్: తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సమాయత్తం అవుతోంది. రాష్ట్రాన్ని ఇచ్చిన పార్టీగా పదేళ్ల తర్వాత కాంగ్రెస్ అధికారంలోకి రావడంతో ఈ ఏడాది జూన్ 2న తెలంగాణ అవతరణ వేడుకలను అద్భుతంగా చేయాలని నిర్ణయించింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దగ్గరుండి అన్నీ చూసుకుంటున్నారు. తెలంగాణ జాతీయ గీతాన్ని స్వరపరచడానికి ఇప్పటికే కీరవాణితో చర్చలు జరిపారు. తాజాగా తెలంగాణ రాష్ట్ర అధికారిక చిహ్నంపై చిత్రకారుడు రుద్రరాజేశంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చర్చించారు. పలు నమూనాలు పరిశీలించిన సీఎం రేవంత్.. ఒకటి ఫైనల్ చేశారు. తుది నమూనాపై రేవంత్ పలు సూచనలు చేశారు.



### రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

## షెడ్యూల్ విడుదల

హైదరాబాద్: రాష్ట్ర అవతరణ ఉత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించాలని తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి అధికారులకు సూచించారు. ఈ మేరకు ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు. జూన్ 2న ఉదయం గన్‌పార్క్ అమరవీరుల స్తూపం వద్ద సీఎం రేవంత్‌రెడ్డి నివాళు లర్పిస్తారని, ఆ తర్వాత సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో రాష్ట్ర గీతాన్ని ఆవిష్కరిస్తానని చెప్పారు. "జూన్ 2న ట్యాంక్‌బండ్‌పై స్వయం సహాయక బృందాలకు చెందిన హస్తకళలు, చేనేత కళల స్టాళ్లు ఏర్పాట్లు చేస్తాం. నగరంలోని



ప్రముఖ హోటళ్ల ఫుడ్ స్టాళ్లు, పిల్లలకు క్రీడలతో కూడిన వినోదశాలలూ ఏర్పాటు అవుతాయి. రాత్రి 7 గంటల నుంచి 9 గంటల వరకు కళారూపాల కార్నివాల్ జరుగుతుంది. అందులో బాణసంచా, లేజర్ షో ఉంటాయి. 5 వేల మంది శిక్షణ పోలీసులు బ్యాండ్ ప్రదర్శన చేస్తారు"అని సీఎస్ తెలిపారు.

### ఫోన్ ట్యాపింగ్ కేసులో...

## కీలక పరిణామం



హైదరాబాద్: తెలంగాణలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామాలు చోటు చేసుకోబోతున్నాయి. ఈ కేసులో రాధాకిషన్ రావు ఇచ్చిన కన్ఫెషన్ స్టేట్ మెంట్ తో మరోసారి దర్యాప్తు బృందం స్పీడ్ పెంచింది. ఇప్పటివరకు పోలీసుల చుట్టూ తిరిగిన కేసు ఇప్పుడు రాజకీయ నేతల మెడకు చుట్టుకునే అవకాశం ఉంది. దీంతో ఆ నేతల విచారణకు రంగం సిద్ధమవుతోందని, పార్లమెంట్ ఎన్నికల ఫలితాల తర్వాత మరిన్ని అరెస్ట్ లు ఉండే అవకాశం ఉందని ప్రచారం సాగుతోంది.

## కోట్లాది రూపాయల కుంభకోణం జరిగిందని అంటున్నారు: సామ రామ్మోహన్ రెడ్డి



హైదరాబాద్: బీజేపీ, బీఆర్ఎస్ చేస్తున్న ఆరోపణలపై టీపీసీసీ మీడియా కోఆర్డినేటర్ సామ రామ్మోహన్ రెడ్డి మండిపడ్డారు. హైదరాబాద్‌లోని గాంధీ భవన్‌లో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. సివిల్ సప్లయ్‌లో అవినీతి జరిగిందని బీఆర్ఎస్, బీజేపీ ఆరోపణలు చేస్తున్నాయని తెలిపారు. 11 వందల కోట్ల రూపాయల కుంభకోణం జరిగిందని బీజేపీ అంటుంటే, 600 కోట్ల రూపాయల కుంభకోణం జరిగిందని బీఆర్ఎస్ అంటోందని చెప్పారు.

తెలంగాణలో పదేళ్ల పాటు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ ఎన్నడూ సన్న బియ్యం ఇవ్వలేదని తెలిపారు. మధ్యాహ్నం భోజనంతో పాటు అన్ని కాలేజీల్లో సన్న బియ్యంతో భోజనం పెట్టాలని కాంగ్రెస్ ప్రభుత్వం భావిస్తోందని చెప్పారు. తమ సర్కారు చిత్త శుద్ధితో పని చేస్తోందని తెలిపారు. పౌరసరఫరాల శాఖలో కుంభకోణాలు చేసింది బీఆర్ఎస్ నాయకులేనన్నారు. బహిరంగ చర్చకు కరేటీఆర్ సిద్ధమా అని ఆయన సవాలు విసిరారు. కిషన్ రెడ్డి కంటే గొప్పోడు కావాలని మహేశ్వరెడ్డి చూస్తున్నారని అన్నారు.

### ఎన్నికల ప్రచారంలో కుంగిన స్టేజ్..

## రాహుల్ గాంధీకి తప్పిన పెనుప్రమాదం



ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ బీహార్‌లోని పోలిగంజ్‌లో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ క్రమంలో తమ ఎంపీ అభ్యర్థి లాలూ ప్రసాద్ కుమార్తె మిసాభారతిని గెలిపించాలని ఆకాంక్షించారు. ఆ సమయంలో రాహుల్ గాంధీతో పాటు పలువురు స్థానిక కాంగ్రెస్ నేతలు వేదికపైకి వచ్చారు. ప్రతి ఒక్కరూ తనకు మద్దతు ఇవ్వాలని కోరుతూ రాహుల్ ప్రజలకు అభివాదం చేశారు. ఈ క్రమంలో ఆయనకు అనుకోని ఘటన ఎదురైంది.

వేదిక ఒక్కసారిగా కుప్పకూలింది. వెంటనే అప్రమత్తమైన రాహుల్ గాంధీ.. బ్యాలెన్స్ చేసుకున్నారు. ఆయన భద్రతా సిబ్బంది రాహుల్‌ను కిందపడకుండా కాపాడారు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ నేతలు కూడా తమ కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ క్షేమంగా ఉన్నారని, ఆయనకు ఏమీ కాలేదని ప్రకటించారు. ఈ వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.

# మధ్యంతర బెయిల్

## పొడగింపు కోరిన కేజ్రీవాల్

న్యూఢిల్లీ: ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ మరో వారం రోజులు పాటు తన తాత్కాలిక బెయిల్ ను పొడగించాలని కోరుతూ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఆయన ఎక్సైజ్ పాలసీ స్కామ్ లో మనీ లాండరింగ్ కేసు కింద అరెస్టయినప్పటికీ ప్రస్తుతం తాత్కాలిక బెయిల్ పై బయట ఉన్నారు. పిఈటి-సిటి స్కాన్, ఇతర వైద్య పరీక్షలకుగాను తన తాత్కాలిక బెయిల్ ను పొడగించాలని కోరుతూ ఆయన పిటిషన్ వేశారు. ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ మరోసారి సుప్రీంకోర్టును ఆశ్రయించారు. మరో వారం రోజుల పాటు జూన్ 7 వరకు తన మధ్యంతర బెయిల్ పొడిగించాలని కేజ్రీవాల్ పిటిషన్ వేశారు. అనారోగ్య కారణాల దృష్ట్యా వైద్య పరీక్షల కోసం కేజ్రీవాల్ గడువు కోరినట్లు తెలుస్తోంది. బరువు తగ్గడం, కీటోన్ లెవెల్స్ పెరగడంతో పెట్ సిట్ స్కాన్ చేయించుకోవాల్సి ఉందని ఆయన పిటిషన్ లో తెలిపారు. ఢిల్లీ లిక్కర్ పాలసీ స్కామ్ కేసులో ఈడీ అధికారులు కేజ్రీవాల్‌ను అరెస్ట్ చేయగా, జూన్ 1వరకు ఆయనకు సుప్రీంకోర్టు మధ్యంతర బెయిల్ మంజూరు చేసిన సంగతి తెలిసిందే. సుప్రీంకోర్టు ఇప్పటికే జూన్ 1 వరకు కేజ్రీవాల్ కు తాత్కాలిక బెయిల్ ఇచ్చింది. లోక్ సభ ఎన్నికల ప్రచారానంతరం తిరిగి లొంగిపోయి జూన్ 2 వరకల్లా కారాగారానికి తిరిగి రావాలని షరతు కూడా అప్పుడే విధించింది. కాగా తన మధ్యంతర బెయిల్ ను వారం రోజులు పొడగించాలని కోరుతూ కేజ్రీవాల్ తాజాగా పిటిషన్ వేశారు. ఆయన అరెస్టు అయ్యాక దాదాపు 7 కిలోల బరువు తగ్గారు.



# వేములవాడ రాజన్న ఆలయానికి పోటెత్తిన భక్తులు

రాజన్న సిరిసిల్ల జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రం వేములవాడ రాజన్నఆలయానికి భక్తులు పోటెత్తారు. వేసవి సెలవులు ఉండటంతోపాటు సోమవారం కావడంతో రాజన్న ఆలయానికి అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. తెల్లవారుజాము నుంచే భక్తులు రాజన్న దర్శనం కోసం భారీగా చేరుకున్నారు. పుణ్య స్నానాలు ఆచరించి ఆలయ ప్రాంగణంలో దీపాలు వెలిగించారు. అయితే, పెద్ద ఎత్తున భక్తులు రావడంతో క్యూలైన్లు నిండిపోయాయి. దీంతో రాజన్న దర్శనానికి సుమారు 5 గంటల సమయం పడుతోంది. ఆలయంలో కోడెమొక్కులు చెల్లించేందుకు కూడా భక్తులు భారీగా వేచి ఉన్నారు. కాగా, భక్తుల ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ అధికారులు చర్యలు చేపట్టినట్లు తెలిపారు.



### కవిత బెయిల్ పిటిషన్లపై...

# విచారణ వాయిదా

న్యూఢిల్లీ: లిక్కర్ స్కామ్ కేసులో కవిత బెయిల్ పిటిషన్ మే 28కి వాయిదా పడింది. న్యాయమూర్తి స్వర్ణకాంత్ శర్మ విచారణ చేపట్టనున్నారు. సిబిఐ, ఈడి దాఖలు చేసిన కేసుల్లో బెయిల్ పిటిషన్లపై రేపు విచారణ జరుగనున్నది. దర్యాప్తు సంస్థలు కవిత అరెస్టులో చట్టాన్ని ఉల్లంఘించాయని ఆరోపించారు. సిబిఐ రేపు కూడా వాదనలు వినిపించనున్నది. ఇప్పటికే సిబిఐ, ఈడి కౌంటర్ అఫిడవిట్లను దాఖలు చేశాయి. కాగా విచారణ రేపు మధ్యాహ్నానికి వాయిదా పడింది. కవిత తరఫు న్యాయవాది విక్రమ్ చౌదరి పలు కీలక విషయాలను కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. కవితపై చర్యలు తీసుకోబోమంటూ మొదట్లో ఈడి సుప్రీంకోర్టుకు అండర్ టేకింగ్ ఇచ్చిందని, కవిత వేసిన రిట్ పిటిషన్ సుప్రీంకోర్టులో పెండింగ్ లో ఉండగానే ఈడి సుప్రీంకోర్టుకు లేఖ రాసిందిని తెలిపారు.



## సంపాదకీయం

# ప్రభుత్వ బడులకు పూర్వవైభవం...!

2024- 25 విద్యా సంవత్సరం జూన్ 12వ తేదీ ప్రారంభించనున్న దృష్ట్యా బడులు ప్రారంభం అయ్యేలోగా ప్రభుత్వ, పంచాయతీ రాజ్ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం పనులను వేగవంతం చేసింది. పంచాయతీ రాజ్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, స్వయం సహాయక సంఘాలు, అమ్మ ఆదర్శ కమిటీల ద్వారా ప్రభుత్వ, పంచాయతీ రాజ్ పాఠశాలల్లో ఎలక్ట్రీషియన్, కూలిన గోడలను పునః నిర్మాణం, కూలడానికి సిద్ధంగా ఉన్న పాఠశాలల ప్రహరీ గోడల నిర్మాణం, పేయింటింగ్ ఇతర మౌలిక సదుపాయాల పనులు వేగవంతంగా జరుగుతున్నాయి. తెలంగాణ రాష్ట్రంలోని ఆదర్శ అమ్మ పాఠశాలల పేరిట 2024- 25 విద్యా సంవత్సరంలో ప్రభుత్వ బడులలో మౌలిక సదుపాయాల కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రూ.600 కోట్లు కేటాయించడం అభినందించదగిన విషయం. తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ, పంచాయతీ రాజ్ పాఠశాలల్లో దశాబ్దాలుగా పేయింట్స్ లేకపోవడం, గోడలు పర్రెలు పర్రెలుగా ఊడిపోవడం, ప్రభుత్వ, పంచాయతీ రాజ్ పాఠశాలల్లో భవనాలు శిథిలావస్థకు చేరుకొని ఎప్పుడు కూలిపోతాయో తెలియని భయాందోళన పరిస్థితులలో కాలం గడిపేవారు. ప్రభుత్వ, పంచాయతీ రాజ్ పాఠశాలల్లో టాయిలెట్లు, మౌలిక సదుపాయాల కల్పనకు అడ్వాన్స్ గా రూ. 125 కోట్లు విడుదల చేసింది. తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ, పంచాయతీ రాజ్, పాఠశాలలలో సరైన సదుపాయాలు లేకపోవడంతో పేద, బడుగు, బలహీన, ఎస్సి, ఎస్టి, బిసి, మైనారిటీ విద్యార్థులను వేలకు వేలు ఫీజుల రూపంలో చెల్లించి ప్రైవేటు పాఠశాలలకు పంపేవారు. తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ, పంచాయతీ రాజ్ పాఠశాలల్లో కంప్యూటర్ ల్యాబ్‌లు, సైన్స్ ల్యాబ్‌లు, గ్రంథాలయాలు, సాంఘిక శాస్త్రం చిత్ర పటా లు, గ్లోబులు, ఆంగ్ల మాధ్యమంలో విద్యాబోధన చేయడం వల్ల అనేక మంది విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు ప్రైవేటు పాఠశాలలను వదిలి ప్రభుత్వ, ఉన్నత రాజ్ పాఠశాలల్లో చేరుటకు మక్కువ చూపుతున్నారు. 2024- 25 విద్యా సంవత్సరం జూన్ 12వ తేదీ ప్రారంభించనున్న దృష్ట్యా బడులు ప్రారంభం అయ్యేలోగా ప్రభుత్వ, పంచాయతీ రాజ్ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం పనులను వేగవంతం చేసింది. పంచాయతీ రాజ్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, స్వయం సహాయక సంఘాలు, అమ్మ ఆదర్శ కమిటీల ద్వారా ప్రభుత్వ, పంచాయతీ రాజ్ పాఠశాలల్లో ఎలక్ట్రీషియన్, కూలిన గోడలను పునః నిర్మాణం, కూలడానికి సిద్ధంగా ఉన్న పాఠశాలల ప్రహరీ గోడల నిర్మాణం, పేయింటింగ్ ఇతర మౌలిక సదుపాయాల పనులు వేగవంతంగా జరుగుతున్నాయి. గత ప్రభుత్వా లు ప్రభుత్వ, పంచాయతీ రాజ్ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనకు, ఉపాధ్యాయుల నియామకాలకు సంబంధించి నిర్లక్ష్య, నిర్లిప్తత వలన ప్రభుత్వ, పంచాయతీ రాజ్ పాఠశాలల విద్యార్థులను రెసిడెన్షియల్ పాఠశాలలు ఎస్సి, ఎస్టి, బిసి, మైనారిటీలు అంటూ ప్రారంభించి చేర్పించడం వలన ప్రభుత్వ, పంచాయతీ రాజ్ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య తగ్గింది. ప్రభుత్వ, పంచాయతీ రాజ్ పాఠశాలల్లో పని చేస్తున్న ఉపాధ్యాయుల పదోన్నతులు, బదిలీలు లేకపోవడం వలన విద్యా వ్యవస్థ కుంటుపడిపోయింది. బడులు ప్రారంభించే లోగా ఉపాధ్యాయుల పదోన్నతులు బదిలీలు చేయాలి. తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ, పంచాయతీ రాజ్ పాఠశాలల్లో పని చేస్తున్న ఉపాధ్యాయులకు పదోన్నతులు బదిలీలు చేయాలి. ఎన్నికల కోడ్ జూన్ 4 వ తేదీ వరకు ఉండడం వల్ల కేంద్ర ఎన్నికల సంఘం (ఇసి) అనుమతి తీసుకొని వీలైనంత త్వరగా ఉపాధ్యాయుల పదోన్నతులు, బదిలీలకు షెడ్యూల్ విడుదల చేయాలి. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణలో పార్లమెంటు ఎన్నికలు ముగిసిన తర్వాత పరిపాలనపై దృష్టి కేంద్రీకరిస్తానని చెప్పడం విద్య, వైద్యానికి ప్రత్యేక దృష్టి కేంద్రీకరిస్తానని అనడంతో ఉపాధ్యాయులు ఎంతో సంతోషిస్తున్నారు. గతంలో ఉపాధ్యాయుల పదోన్నతులు, బదిలీల ప్రక్రియ తెలంగాణ రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం హైకోర్టు స్టే ఇవ్వడం వలన ఆగిపోయింది. కేసు పూర్వాపరాలు పరిశీలించి వాద వివాదాల తర్వాత తెలంగాణ రాష్ట్రంలోని ఉపాధ్యాయుల పదోన్నతులు, బదిలీలు చేసుకోవడంలో ఎలాంటి అభ్యంతరం లేదని ప్రభుత్వానికి సూచనలు చేసింది. తెలంగాణ రాష్ట్ర ఉన్నత న్యాయస్థానంలో ఉన్న కేసులన్నీ ప్రభుత్వ అనుకూలంగా తీర్పులు వచ్చాయి. ఇప్పుడు బంతి ప్రభుత్వ కోర్టులో ఉంది. గతంలో జిఒ 317 స్థానికేతర సమస్యలు, స్పౌజ్ కేసులు, గుర్తింపు పొందిన ఉపాధ్యాయ సంఘాలకు పాయింట్లు కేటాయించడం, పదోన్నతుల కోసం టీచర్స్ ఎలిజిబిలిటి టెస్ట్ (టెట్) ఉత్తీర్ణత, భాషా పండితుల పోస్టులు భాషా పండితులకే ఇవ్వాలని, రంగారెడ్డి జిల్లా లో స్థానికులు స్థానికేతరులు మారడం, సీనియర్ ఉపాధ్యాయులు జూనియర్ ఉపాధ్యాయులుగా మారిన కేసులు మొదలైన అనేక సమస్యలకు పరిష్కారం తెలంగాణ రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం ద్వారా లభించింది.

## కౌంటింగ్ సెంటర్ ఏర్పాట్లను

# ప్రతి వీక్షించిన

### - రాచకొండ కమిషనర్ ఆఫ్ పోలీస్ తరుణ్ జోషి, మల్కాజ్గిరి జిల్లా రిటర్నింగ్ అధికారి గౌతమ్






**జిల్లా బ్యూరో మేడ్చల్ మల్కాజ్గిరి (గరుడ వార్త) :** కీసర మండలం భోగారం గ్రామం లోని హోలీ మేరీ కళాశాల లో మల్కాజ్గిరి పార్లమెంటు నియోజకవర్గం అసెంబ్లీ సెగ్మెంట్ లైన మేడ్చల్, మల్కాజిగిరి, కుత్బుల్లాపూర్, కూకట్పల్లి,ఉప్పల్, అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించిన కౌంటింగ్ ఏర్పాటు కేంద్రాలను కమిషనర్ ఆఫ్ పోలీస్ తరుణ్ జోషి, మల్కాజ్గిరి జిల్లా రిటర్నింగ్ అధికారి గౌతమ్, డిసి పి పద్మజ తో కలిసి ఏర్పాట్లను సోమవారం పరిశీలించారు. పోస్టల్ బ్యాలెట్ కౌంటింగ్ కేంద్రాన్ని సందర్శించి అక్కడ ఏర్పాట్లను పరిశీలించారు. అవసరమైన చోట్ల పలు సూచనలు సలహాలు తెలియజేశారు.ప్రతి కౌంటింగ్ సెంటర్లో సి సి కెమెరా,బారి కేడింగ్, కరెంటు ఇంటర్నెట్, మౌలిక వసతుల గురించి కలెక్టర్ కమిషనర్ ఆఫ్ పోలీస్ కు వివరించారు. ఏజెంట్ ల సమక్షంలో కార్యక్రమం పకడ్బందీగా నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ విజేందర్ రెడ్డి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన వ్యవసాయ అధికారి



**శామీర్ పేట, (గరుడ వార్త) :** ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో వ్యవసాధికారులు ధాన్యం ఎంత మేర తేమ ఉందో పరిశీలించారు. మండల కేంద్రం శామీర్ పేట, అలియాబాద్ ధాన్యం కొనుగోలు కేంద్రాలను వ్యవసాయ అధికారి రమేష్, విస్తరణ అధికారి రవిలు సోమవారం సందర్శించి ధాన్యం తేమను పరిశీలించారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి రమేష్ మాట్లాడుతూ ప్రభుత్వం రైతుల కోసం ప్రత్యేకంగా ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందన్నారు. రైతులు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే తమ ధాన్యం విక్రయించాలని తెలిపారు. దళారులకు ధాన్యం విక్రయిస్తే తరుగు తీస్తారని చెప్పారు. ధాన్యం ఎంత మేరా ఎండినవో తెలుసుకున్నారు. అలాగే అలియాబాద్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి తేమను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఏఈవో రవి, జిల్లా నాయకులు అలియాబాద్ గ్రామం మాజీ సర్పంచ్ కంటం కృష్ణారెడ్డి, సంజీవరెడ్డి, వెంకట్ రెడ్డి, రమేష్ యాదవ్, మధు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పనులను ప్రతిష్టాత్మకంగా చేపట్టాలి



**శామీర్ పేట, (గరుడ వార్త) :** జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులను (ఎం జీ ఎన్ ఆర్ ఈ జీ ఎస్) తప్పక సక్రమంగా చేపట్టాలని ఉపాధి హామీ పథకం రాష్ట్రస్థాయి ప్రత్యేక అధికారులు మమత, శివలు సూచించారు. సోమవారం ఉమ్మడి శామీర్ పేట మండలంలోని లాల్ గడి మలక్ పేట, జగ్గంగూడ గ్రామాలలో ఉపాధి హామీ పనులను పర్యవేక్షిస్తూ క్షుణ్ణంగా పరిశీలించారు. ఆయా గ్రామాల్లో చేపట్టిన నర్సరీ, పల్లె ప్రకృతి వనం, స్మశాన వాటిక, డంపింగ్ యార్డ్, క్రీడా ప్రాంగణాలను వారు పరిశీలించారు. ఈ ఉపాధి హామీ పనులను మండల స్థాయి, గ్రామస్థాయి అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తూ ఉండాలని ఆదేశించారు. ఎం జీ ఎన్ ఆర్ ఈ జీ ఎస్ పనులను సక్రమంగా పూర్తి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో లాల్ గడి మల్కపేట పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, ఈ. సి. సూర్య , ఎస్ఎంబి సిబ్బంది శ్రావణ,రామ్ నారయణ, వేంకట్ తదితరులు పాల్గొన్నారు.

# 2 రోజులు ఎంఎంటీఎస్ రైళ్లు రద్దు




**హైదరాబాద్,** మేజంట నగరాల్లో నివసిస్తున్న వారికి మెట్రో కన్నా ముందు నుంచి ఎంఎంటీఎస్ మెరుగైన సేవలు అందిస్తూ వస్తోంది. మెట్రోలు అందుబాటులోకి వచ్చిన తర్వాత కూడా ఎంఎంటీఎస్ రైళ్లలో ప్రయాణించే ప్రయాణికులకు డిమాండ్ ఏ మాత్రం తగ్గడం లేదు. మెట్రో రైలు లేని ప్రాంతాల్లో ఎంఎంటీఎస్‌లు ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేరవేస్తున్నాయి. పైగా మెట్రోతో పోలిస్తే.. వీటి ఛార్జీలు చాలా కూడా తక్కువే. ప్రభుత్వ ఉద్యోగాలు చేసేవారు, సాఫ్ట్ వేర్ ఎంప్లాయిస్, స్టూడెంట్స్, కూలీలు ఇలా నిత్యం చాలా మంది ఎంఎంటీఎస్ రైళ్లలో ప్రయాణిస్తుంటారు. వారందరికీ దక్షిణ మధ్య రైల్వే కీలక సూచన అందించింది. ఈనెల 25, 26 తేదీల్లో పలు ఎంఎంటీఎస్ రైళ్లు, 4 డెమూ సర్వీసులు రద్దు చేస్తున్నట్లు రైల్వే సంస్థ ప్రకటించింది. సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ ఆధునికీకరణ పనులు, ఫుట్ ఓవర్ బ్రిడ్జీల (ఈూః)ల నిర్మాణం జరుగుతున్న నేపథ్యంలో సికింద్రాబాద్-ఫలక్‌నుమా, మేడ్చల్-సికింద్రాబాద్, లింగంపల్లి-మేడ్చల్, హైదరాబాద్-మేడ్చల్ మధ్య ప్రయాణికులకు నిత్యం సేవలందించే 22 ఎంఎంటీఎస్ సర్వీసులను క్యాన్సిల్ చేస్తున్నట్లు చీఫ్ పీఆర్వో సీహెచ్.రాకేశ్ ఓ ప్రకటనలో తెలిపారు. వీటితో పాటు సిద్దిపేట-సికింద్రాబాద్ మధ్య సర్వీసులను అందించే నాలుగు డెమూ రైళ్ల రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు. కొన్ని రైళ్లను రెండు రోజుల పాటు, మరికొన్ని రైళ్లను ఒక్కరోజు పాటు సర్వీసులు క్యాన్సిల్ చేస్తున్నట్లు ప్రకటించారు.

# నేడు పూర్వ ఉమ్మడి శామీర్ పేట్ మండల పరిధిలోని పలు ప్రాంతాల్లో విద్యుత్ అంతరాయం

**శామీర్ పేట, (గర్ర వార్త) :** శామీర్ పేట విద్యుత్ సబ్స్టేషన్లో మరమ్మతుల కారణంగా నేడు పలు ప్రాంతాల్లో విద్యుత్ అంతరాయం ఉంటుందని శామీర్ పేట విద్యుత్ ఏఈ రమేష్ సోమవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. శామీర్ పేట విద్యుత్ సబ్స్టేషన్లో మంగళవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు శామీర్ పేట, దేవరయంజల్ ఫీడర్ల పరిధిలో మరమ్మత్తులు కారణంగా శామీర్ పేట వ్యవసాయ క్షేత్రాలకు, బాబా గూడ వ్యవసాయ క్షేత్రాలకు, జానకి ఫీడ్స్, ఓ ఆర్ ఆర్ పరిధిలో విద్యుత్ అంతరాయం ఉంటుందన్నారు. అలాగే మధ్యాహ్నం అలంకృత పీడర్ పరిధిలో మరమ్మత్తులు చేపడుతున్నందున మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు అలంకృతా రిసార్ట్ కి విద్యుత్ అంతరాయం ఉంటుందని ఏఈ తెలిపారు. ఈ విషయాన్ని విద్యుత్ వినియోగదారులు గమనించి విద్యుత్ సిబ్బందికి సహకరించాలని విద్యుత్ ఏఈ కోరారు.

**అలియాబాద్ సెక్షన్ పరిధిలో...**

శామీర్ పేట మండలం అలియాబాద్ సెక్షన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో విద్యుత్ అంతరాయం ఉంటుందని అలియాబాద్ విద్యుత్ ఏ ఈ శ్రీనివాస్ గౌడ్ సోమవారం ప్రకటనలో పేర్కొన్నారు. కేశవరం సబ్ స్టేషన్ లో మరమ్మత్తుల కారణంగా అద్రాస్ పల్లి ఫీడర్ పరిధిలో మంగళవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు కేశవరం గ్రామంలో విద్యుత్ అంతరాయం ఉంటుందన్నారు. అలాగే ఉద్దమర్రి పీడర్ మరమ్మతుల కారణంగా మధ్యాహ్నం రెండు గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు కేశవారం గ్రామం, వ్యవసాయ పొలాలకు విద్యుత్ అంతరాయం ఉంటుందని చెప్పారు. ఈ విషయం విద్యుత్ వినియోదారులు గమనించి విద్యుత్ సిబ్బందికి సహకరించాలని ఏఈ కోరారు.

# సాఫ్ట్‌వేర్ వివాహిత మర్డర్ కేసులో విస్తుపోయే వాస్తవాలు




చిన్న గొడవ నేపథ్యంలో భార్యను అత్యంత దారుణంగా కత్తితో హత్య చేశాడు ఓ భర్త.. ఆ తర్వాత మృతదేహాన్ని ముక్కలు ముక్కలుగా కోయాలని పథకం వేశాడు. కుదరక ఇంట్లోనే గ్యాస్ సిలిండర్ లీక్ చేసే ప్రమాదంగా చిత్రీకరించే ప్రయత్నం చేశాడు. ఆ తర్వాత ఆత్మహత్య డ్రామా ఆడాడు. ఇదంతా బాచుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో వెలుగు చూసిన సాఫ్ట్‌వేర్ వివాహిత హత్య కేసు. అయితే పోలీసుల విచారణలో సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. హైదరాబాద్ మహానగరం శివారు బాచుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఆలస్యంగా వెలుగు చూసిన హత్య కేసులో ఆంధ్రప్రదేశ్‌లోని ప్రకాశం జిల్లాకు చెందిన మధులతకు అదే జిల్లాకు చెందిన నాగేంద్ర భరద్వాజ్‌తో 2020లో వివాహం జరిగింది. వారికి ఏడాదిన్నర కుమారుడు ఉన్నాడు. మీరు బాచుపల్లిలోని సాయిల్ అనురాగ్ కాలనీలో ఎమ్మెస్సార్ ప్లాజాలో నివాసం ఉంటున్నారు. దంపతులిద్దరూ కూడా సాఫ్ట్‌వేర్ ఉద్యోగులుగా పనిచేస్తున్నారు. అయితే పెళ్లయిన మొదటి రోజు నుండి మొదలైన చిత్రహింసలు ఆమె మరణం దాకా కొనసాగినట్లు కుటుంబసభ్యులు చెబుతున్నారు. కనీసం కుమారుడు పుట్టినా, చూడడానికి కూడా వెళ్లలేదట. ఆ తర్వాత పెద్దల సమక్షంలో ఎన్నిసార్లు మాట్లాడించిన నాగేంద్ర తీరు మాత్రం మారలేదు. ఇక మే నెల 4వ తేదీన మధులతను హత్య చేసి ఆత్మహత్యగా చిత్రీకరించే ప్రయత్నం చేసి బాచుపల్లి పోలీసులకు దొరికిపోయాడు.

# ఈదురు గాలులకు ఇళ్లు ధ్వంసం



**యాదాద్రి:** యాదాద్రి భువనగిరి జిల్లా భూదాన్ పోచంపల్లి మండలం ధర్మారెడ్డి పల్లి గ్రామంలో రాత్రి బీభత్సమైన ఈదురు గాళ్ళతో కూడిన వర్షం రావడంతో గ్రామంలో పలు ఇల్లు ధ్వంసం అయ్యాయి. భారీగా ఈదురుగాలుల తో కూడిన వర్షం రావడంతో పలు ఇండ్ల పై కప్పులు, రేకులు, ఇంట్లో ఉన్న సామాగ్రి పూర్తిగా ధ్వంసం అయ్యాయి.... పలు ఇండ్లపై విద్యుత్ స్తంభాలు కూలడంతో ఇళ్లల్లో ఉన్నవారు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. రాత్రి నుండి గ్రామంలో కరెంటు సరఫరా నిలిపివేసిన విద్యుత్ అధికారులు, తమ తమ ఇండ్లల్లో ఉన్న ఫ్రిడ్జ్ లు, కూలర్లు ఫ్యాన్లు, బీరువాలు వంట సామాగ్రి బియ్యం గాలివానకు నెలపాలయ్యాయి.. ఈ గాలివాన బీభత్సానికి లక్షల రూపాయలు నష్టపోయామని తమని ఆదుకోవాలని ఆపన్న హస్తం కోసం ఎదురు చూస్తున్నారు.

## మేడిగడ్డ బ్యారేజీ ఏడవ బ్లాకులో భారీగా ఏర్పడిన గుంత గుంతలో నుంచి ఉబికి వస్తున్న నీరు



**భూపాలపల్లి:** మేడిగడ్డ బ్యారేజి ఏడవ బ్లాక్ లో భారీ గుంత ఏర్పడింది. గుంతనుంచి నీరు రావడంతో ఇంజనీరింగ్అధికారులు మట్టి మరియు ఇసుకతో ఆ గుంతను పూడ్చే పనిలో నిమగ్నమయ్యారు. ఏడవ బ్లాక్ కుంగిన పియర్స్ దగ్గర 6 మీటర్ల పొడుగు, రెండు మీటర్ల వెడల్పు తో గుంత ఏర్పడింది. గత ప్రభుత్వ హయాంలో బ్యారేజీ కి సంబంధించిన తప్పిదాలు ఒక్కొక్కటిగా బయటపడుతుండడంతో అయోమయంలో పడిపోతున్నారు. ఇంజనీరింగ్ అధికారులు. ఏడవ బ్లాక్ లోనే బొరియలు ఏర్పడ్డాయా.... లేక మిగతా బ్లాక్ లలో కూడా బొరియలు ఉన్నాయా అనే సందేహాలు కూడా వ్యక్తం అవుతున్నాయి. గతంలోనే బ్యారేజ్ కి ప్రమాదం పొంచి ఉన్నట్టుగా గుర్తించి ముందుగానే హెచ్చరించిన నేషనల్ డ్యాన్స్ సేఫ్టీ అథారిటీస్ చంద్రశేఖర్ అయ్యర్ కమిటీఏర్పాటు చేసింది.

## మణికొండ రెండవ రోజు కొనసాగుతున్న కూల్చివేతలు



**రంగారెడ్డి మే** మణికొండ మునిసిపల్ కార్పొరేషన్ లో రెండవ రోజు కూల్చివేతలు కొనసాగుతున్నాయి. పంచవటి కాలనీ, పుప్పాల్ గూడ లో అక్రమ నిర్మాణాలను టౌన్ ప్లానింగ్ అధికారులు కూల్చివేస్తున్నారు. నిబంధనలకు విరుద్ధంగా చేపట్టిన అక్రమ నిర్మాణాలపై టౌన్ ప్లానింగ్ అధికారులు ఆగ్రహంగా ఉన్నారు. భారీ బందోబస్తు మధ్య కూల్చివేతలు కొనసాగుతున్నాయి. ముఖ్య మంత్రి కార్యాలయం నుండి మునిసిపల్ అధికారులకు బిల్డర్స్ ఒత్తడి చేయిస్తున్నట్టు సమాచారం. అక్రమ నిర్మాణాల కూల్చివేతలను ఆపడం లేదని అధికారులు తేల్చి చెప్పారు.

## తెలంగాణలో మళ్లీ మండుతున్న ఎండల




**హైదరాబాద్ మే :** తెలంగాణలో మళ్లీ ఎండలు మండుతున్నాయి. శుక్రవారం సాధారణం కంటే 2 డిగ్రీల అధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. జగిత్యాల జిల్లా నేరెళ్లలో అత్యధికంగా 45.6 డిగ్రీల ఉష్ణోగ్రత, మంచిర్యాల జిల్లా కొండాపూర్‌లో 44.9, హాజీపూర్‌లో 44.5 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైందని అధికారులు వెల్లడించారు. మళ్లీ ఎండలు మండిపోవడంతో జనాలు బయటకు రావాలంటే వణికిపోతున్నారు. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు జనాలు ఎండలో తిరగవద్దని వైద్యులు సూచిస్తున్నారు. తెలంగాణ వ్యాప్తంగా రెండు రోజులు కిత్రం వరకు వర్షాలు కురిశాయి. ఇప్పుడు మళ్లీ ఎండలు దంచి కొడుతుండడంతో జనాలు బయటకు రావాలంటే బెంబేలెత్తుతున్నారు.

## మొదటి ఓటు వేసిన మాజీ మంత్రి జగదీష్ రెడ్డి



**సూర్యాపేట:** వరంగల్ ఖమ్మం నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ లో భాగంగా సూర్యాపేట జూనియర్ కళాశాలలోని 457వ బూత్ లో మొట్ట మొదటగా ఓటు వేసి.. మాజీ మంత్రి సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి ఓటు హక్కును వినియోగించుకున్నారు. బూత్ లో మొత్తం 673 ఓటర్లు ఉండగా జగదీష్ రెడ్డి పోలింగ్ ప్రారంభ సమయానికి వచ్చి మొట్టమొదట గా ఓటు వేసారు.

## ప్రభుత్వ పాఠశాలలను పరిశీలించిన ఎమ్మెల్యే సబిత



**రంగారెడ్డి:** బడంగ్ పేట్ , మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో నీ నిర్మాణంలో ఉన్న వివిధ ప్రభుత్వ పాఠశాలను మాజీ విద్యా శాఖ మంత్రి స్థానిక ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి పరిశీలించారు. పాఠశాలలు జూన్ నెలలో తిరిగి రీ ఓపెన్ అవుతున్న సందర్భంగా నిర్మాణంలో ఉన్న వివిధ పాఠశాలలను అధికారులు స్థానిక కార్పొరేటర్ తో కలిసి పరిశీలించారు. గత ప్రభుత్వం హయాంలో మెగా ప్రాజెక్ట్ సిఎస్ఆర్ కింద 12 కోట్లతో మూడు స్కూల్ బిల్డింగ్లను ప్రారంభించిన మెగా సంస్థ, అందులో భాగంగా వివిధ పాఠశాలను పనులను అధికారులు కాంటాక్ట్ ల ద్వారా అడిగి తెలుసుకున్నారు.. ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ బడంగ్ పెట్ ప్రభుత్వ పాఠశాలను ఇక్కడకి తరలించి. పాత ప్రభుత్వ పాఠశాలలో గవర్నమెంట్ హాస్పిటల్ నిర్మిస్తామని అన్నారు. పనులన్నీ తొందరగా కంప్లీట్ చేసి పిల్లలకు జూన్ మాసంలో అందుబాటులో ఉంచాలని. కాంట్రాక్టర్ కి సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

# విప్లవాగ్నికణం వీర సావర్కర్.....!



వీర సావర్కర్ పేరు వింటేనే అపార దేశభక్తి ఉప్పొంగుతుంది. ఆయన నిత్యం జ్వలించిన విప్లవ అగ్ని కణం. బ్రిటీష్ వలస పాలనను వ్యతిరేకించిన స్వాతంత్ర్య పోరాట యోధుడు అతడు. స్వాతంత్ర్య సమరంలో ముందు నిలిచిన సావర్కర్ బహుముఖీన ప్రతిభ కలిగిన భారత వీరుడు. కవి, రచయిత, వక్త, చరిత్రకారుడు, సంఘ సంస్కర్త, హైందవ సమాజాన్ని జాగృత పరిచిన అవిశ్రాంత స్ఫూర్తి మన విప్లవకారుడు వీర సావర్కర్. రెండు యావజ్జీవ శిక్షకు పడి అండమాన్ కారాగారంలో 27 ఏళ్ల పాటు దుర్భర జీవితాన్ని గడిపినా చలించని పోరాట ధీరుడు మన సావర్కర్. 1857లో ఈస్ట్ ఇండియా కంపెనీ నుంచి అధికారాన్ని చేజిక్కించుకున్న బ్రిటీష్ పాలనపై పట్టు బిగిస్తూ భారతీయులను కఠోర బానిసత్వ ఊబిలోకి నెట్టడంతో భారతీయుల పరిస్థితి పెనంలోంచి పొయ్యిలో పడినట్లు అయ్యింది. ఈ నేపథ్యంలో రహస్య విప్లవకారుడిగా సావర్కర్ స్వాతంత్ర్య పోరాటం ప్రారంభించారు. బ్రిటీష్ పాలనలో భారతీయుల దుస్థితికి చలించిన సావర్కర్ సోదరత్రయం గణేష్ దామోదర్, వినాయక్ దామోదర్(వీర సావర్కర్), నారాయణ రావు సావర్కర్లు ముగ్గురు తమ ఇష్ట దైవం అష్టభుజాదేవి ముందు దేశ స్వాతంత్ర్యం కోసం తమ జీవితాలను సమర్పిస్తామని ప్రతిజ్ఞ చేసిన దేశభక్తుల కుటుంబం వారిది. ఇదే క్రమంలో "రాష్ట్ర భక్త సమూహ్", "అభినవ్ భారత్", "మిత్ర మేళా" లాంటి సంస్థలను ప్రారంభించి బ్రిటీష్ పాలకులకు ఎదురొడ్డి నిలవడానికి ధైర్యం చేసిన స్వాతంత్ర్య సమరయోధులు. 28 మే 1883న పుణ్య దంపతులు దామోదర్ పంత్, రాధాభాయి సావర్కర్‌ల రెండవ సంతానంగా వినాయక్ దామోదర్ సావర్కర్ నాసిక్ జిల్లా భాగూరులో జన్మించారు. 12వ ఏటనే తమ గ్రామంలో జరిగిన హిందూ ముస్లిమ్ గొడవల్లో పాల్గొని మసీదు మీద దాడి చేశాడు. పూణే ఫెర్గ్యుసన్ కళాశాలలో బిఏ పూర్తి చేసి, ర్యాడికల్ నేషనలిస్ట్ బాలగంగాధర్ తిలక్ నుంచి స్ఫూర్తిని పొందాడు. శివాజీ పేరిట స్కాలర్‌షిప్ పొంది బారిష్టర్ (న్యాయ విద్య) పట్టా సాకుతో 1906లో లండన్ బయలుదేరి అక్కడి నుండే స్వాతంత్ర్యమే ఊపిరిగా విప్లవోద్యమం జరపాలని కృత నిశ్చయంతో యూకె చేరారు. అప్పటికే యమునాబాయితో వివాహమై ఒక కుమారుడు ఉన్నప్పటికీ అతనిలో స్వాతంత్ర్య పోరాట నెగడును ఆగలేదు. వీర సావర్కర్ లండన్‌లో న్యాయ డిగ్రీ పూర్తి చేసినప్పటికీ బ్రిటీష్ రాణికి విధేయత ప్రకటించని కారణంగా 'బార్ ఎట్ లా' పట్టాను పొందలేక పోయారు. తన అన్న గణేష్‌ను బ్రిటీష్ ప్రభుత్వం అండమాన్‌లో జైలు శిక్ష విధించిన అధికారి 'జాక్సన్'ని 'అనంత కర్హరే' అనే విప్లవ యోధుడు, మరో బ్రిటీష్ అధికారి 'సర్ విలియమ్ హట్ కర్జన్'ను సావర్కర్ సమీప మిత్రుడు 'మదన్‌లాల్ ధింగ్ర' కాల్చి చంపడంతో వీర సావర్కర్‌పై బ్రిటీష్ పాలకుల నిఘా పెరిగింది. ప్యారిస్ నుంచి లండన్‌కు వచ్చిన సావర్కర్‌ను బంధించి స్టీమర్‌లో భారత్‌కు తీసుకువస్తున్న తరుణంలో తప్పించుకోవడానికి కూడా విఫలయత్నం చేశారు. వీర సావర్కర్‌కు న్యాయస్థానం అండమాన్ జైలులో రెండు యావజ్జీవ శిక్షలు (50 ఏండ్ల పాటు) విధించడంతో పాటు అతని పూర్తి ఆస్తిని ప్రభుత్వం స్వాధీనం చేసుకుంది. "దేశమంతా నాదైనపుడు నాకు సొంత ఆస్తితో పనేముంది" అన్న మహాదేశభక్తిపరుడు మన వీర సావర్కర్. జైలులో కొబ్బరి పీచు వలవడం, గానుగ ఆడించడం, కాళ్లకు చేతులకు బేడీలు వేయడం లాంటి పలు కఠిన శిక్షలను అనుభవిస్తూనే రచనలు, వ్యాసాంగాలు, ఇతరులకు బోధనలను కొనసాగించారు. 1923లో పలు వత్తిడుల కారణంగా అండమాన్ నుంచి మహారాష్ట్ర ఎరవాడ జైలుకు మార్చారు. 1024లో రత్నగిరి జిల్లా సరిహద్దులు దాటవద్దంటూ, రాజకీయాల్లో పాల్గొనకూడదంటూ షరతులు విధించిన బ్రిటీష్ ప్రభుత్వం వీర సావర్కర్‌ను విడుదల చేసింది. సుదీర్ఘ జైలు జీవితం తర్వాత ఆంక్షలతో విడుదలైన సావర్కర్ జీవితం ద్వితీయార్థం హిందూ సమాజ సంస్కరణ యజ్ఞంగా కొనసాగింది. కులమత విభేధాలు, మతమార్పిడులు, అంటరానితనం, హిందువుల అనైక్యత, అసమానతలు, సాంఘీక దురాచారాలను రూపు మాపడానికి సంఘ సంస్కర్తగా నడుం బిగించారు. హరిజనుల ఇండ్లలో టీ తాగడం, హిందువులంతా బంధువులే అనడం, రత్నగిరి విఠలేశ్వరాలయంలోకి హరిజనులకు ప్రవేశం కల్పించడం, పాఠశాలల్లో కులమతాలకతీతంగా కలిపి చదువులు చెప్పడం, సహపంక్తి భోజనాలు ఏర్పాటు చేయడం లాంటి చర్యలతో సనాతన ఆచారాలను పాటించే వారి ఆగ్రహానికి కూడా గురయ్యారు. 1931లో "పతిత పావన మందిరాన్ని" నిర్మించి శంకరాచార్యుల చేతుల మీదుగా ప్రారంభింపజేశారు. అన్యమతాలను స్వీకరించిన వారిని శుద్ధి ఉద్యమాలతో తిరిగి హిందూ మతంలోకి తీసుకువచ్చారు. హిందూ సమాజ ఐక్యత కోసం సామూహిక గణేష ఉత్సవాలు, శివాజీ మహరాజ్ ఉత్సవాలను పెద్ద ఎత్తున నిర్వహించారు. 1927లో రత్నగిరిలో మహాత్మాగాంధీతో సమావేశం, 1931లో హిందూ మహాసభ అధ్యక్షుడిగా ఎన్నిక, 1938లో హైదరాబాదు విముక్తి సత్యాగ్రహం కూడా చేశారు. వీర సావర్కర్ స్వాతంత్ర్య సమరయోధుడిగానే కాకుండా చరిత్రకారుడిగా, సాహితీవేత్తగా కూడా ప్రసిద్ధి చెందారు. సావర్కర్ సాహిత్య ప్రస్థానంలో 1857 "స్వాతంత్ర్య సంగ్రామ చరిత్ర", "హిందుత్వ", "గోమంతక్", "అండమాన్ అనుభవాలు", "భారతీయ ఇతిహాస్ కే ఛే స్వర్ణిమ పష్ట్", "మహాసాగర్", "కమల", "రంగస్థల నాటకాలు" లాంటి పలు ముఖ్యమైన పుస్తకాలు రచించారు. దేశభక్తిని రగిల్చే ఆయన రచనలపై నాటి బ్రిటీష్ పాలకులు గట్టి నిఘా ఏర్పాటు చేయడంతో పాటు ఏళ్ల తరబడి నిషేధం కూడా విధించారు. స్వదేశీ, విదేశీ చరిత్రల పట్ల లోతైన అధ్యయనం చేశారు. ఆధునిక భారతీయ రాజనీతిజ్ఞుడు, మహోన్నత ఆదర్శవాది, మానవతావాది, హేతువాది అయిన సావర్కర్ అపార మేధావిగా పేరు తెచ్చుకున్నారు. అభ్యుదయ, వైజ్ఞానిక, శాస్త్రీయ దృక్పదాలు ఆయన కలం, గళం నుంచి జాలువారేవి. 1939లో ముస్లిమ్ లీగ్, కాంగ్రేస్ నుంచి వేరు కావడం, కాంగ్రేస్ తనలో సావర్కర్‌ను కలుపుకోకపోవడంతో ముస్లిమ్ లీగ్‌తో అనుబంధం పెంచుకున్నారు. దేశ విభజనలు సమర్థించడం, క్విట్ ఇండియా ఉద్యమాన్ని వ్యతిరేకించడం సావర్కర్ ప్రత్యేకం. 1943లో సావర్కర్ షష్టిపూర్తి అనంతరం 05 ఫిబ్రవరి 1948న గాంధీ హత్య కేసులో అరెస్టు చేయబడి 1949లో నిర్దోషిగా విడుదల అయ్యారు. 1945లో అన్న గణేష్, 1949లో తమ్ముడు నారాయణ రావు మరణించినప్పటికీ తన కార్యక్రమాలను అదే ఉధృతిలో కొనసాగించారు. 1959లో పూనె యూనివర్సిటీ నుంచి గౌరవ డాక్టరేట్ స్వీకరించారు. బ్రిటీష్ ప్రభుత్వంతో పాటు స్వదేశీ ప్రభుత్వం కూడా సావర్కర్ పట్ల నిర్దయగానే ప్రవర్తించడం సోచనీయం. దేశం కోసం జీవితాన్ని త్యాగం చేసిన సావర్కర్‌కు దక్కాల్సిన గౌరవం దక్కకపోగా గాంధీ హత్య కేసులో అకారణంగా అరెస్టు అయి, తర్వాత నిర్దోషిగా విడుదల అయ్యారు. 1963లో భార్య యమునాబాయి హిందుత్వమనేది మన జాతీయతను సూచిస్తుందని, కులమతాలు వేరైనా హిందుత్వమనే జాతీయత అనేది ఒక్కటే అని వివరించిన సావర్కర్ ఏ మతం వారైనా భారతీయులే అని ఉద్భోధించారు. హిందూ సంఘటన అంటే జాతి సంరక్షణ అని, స్వాతంత్ర్యంతో పాటు దేశ విభజన తప్పదని కూడా ముందు చూపుతో గ్రహించ గలిగారు వీర సావర్కర్. కోట్లాది భారతీయుల హృదయాల్లో అగ్నికణంపై చిరస్థాయిగా నిలిచిన వీరుడు సావర్కర్ 26 ఫిబ్రవరి 1966న శివైక్యం చెందారు.

# రేవ్ పార్టీ అంటే ఏమిటి.....?



1990 నాటికి ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాల్లో ఈ డాన్స్ పార్టీలలో మద్యంతో పాటు అమ్మాయిలతో అశ్లీల నృత్యాలు చేయించడమే కాకుండా, యాంఫేటమిన్, ఎల్ఎస్డీ, కెటమైన్, మెథాంఫేటమిన్, కొకైన్, గంజాయి వంటి మాదకద్రవ్యాలు రహస్యంగా వినియోగించడం ప్రారంభమై రేవ్ పార్టీల విష సంస్కృతి ప్రపంచానికి పరిచయమైంది. భారతదేశంలో పాశ్చాత్య సంస్కృతి రోజురోజుకు పెరిగిపోతోంది. ఈ క్రమంలోనే పాశ్చాత్య దేశాల రేవ్ పార్టీల సంస్కృతి మన దేశంలో కూడా వ్యాప్తి చెందుతుంది. సెలెబ్రిటీలు, డబ్బున్న బడాబాబులు అక్కడే చదువుకోవటమో.. లేదా తీరిక సమయాల్లో అక్కడికి వెళ్లి తనివితీరా ఎంజాయ్ చేసి వస్తుండటమో జరుగుతోంది. ఇలా అక్కడున్న కొన్ని కల్చర్ల రుచికి అలవాటు పడిన సెలెబ్రిటీలు, ప్రముఖుల పిల్లలు అదే ట్రెండ్‌ను ఇక్కడ కూడా కొనసాగించే ప్రయత్నాలు చేస్తున్నారు. అందులో భాగంగా మన దేశానికి వచ్చిందే ఈ రేవ్ పార్టీ. భారతదేశంలో రేవ్ పార్టీల ధోరణి గోవా నుంచి ప్రారంభమైంది. హిప్పీలు దీనిని గోవాలో ప్రారంభించారు. ఆ తర్వాత ఇటువంటి పార్టీల ధోరణి అనేక నగరాల్లో పెరుగుతూ వచ్చింది. గత కొన్ని సంవత్సరాలుగా హిమాచల్‌లోని కులు లోయ, బెంగుళూరు, పూణే, ముంబై వంటి అనేక నగరాలు వీటికి హాట్‌స్పాట్లుగా నిలిచాయి. ఈ పార్టీ కాస్త వైల్డ్ బిహేవియర్‌తో చేసుకుంటుంటారు. ఈ రేవ్ పార్టీ లో పాల్గొనే వారిని రేవర్స్ అని పిలుస్తారు. రేవ్ అన్న పదం జమైకా భాష నుంచి వచ్చింది. చెవులు దద్దరిల్లే మ్యూజిక్తో ఈ పార్టీలలో యువతీ యువకులు ఆల్కహాల్‌తో పాటు డ్రగ్స్‌ను కూడా తీసుకుంటూ.. చీకటిలో లేజర్ లైట్ల వెలుగులో మ్యూజిక్‌ను ప్లే చేస్తుంటే ఒళ్ళు మరిచి వివేకం కోల్పోయి వాయ వరసలు లేకుండా డాన్సులు చేస్తుంటారు. వీరు అన్నీ మరచి చిందులు వేయడానికి ఈ రేవ్ పార్టీలో అన్ని ఏర్పాట్లు ఉంటాయి. ఈ రేవ్ పార్టీ కల్చర్ చట్ట విరుద్ధమైన కార్యకలాపాలకు వేదికగా మారుతుంది. రేవ్ పార్టీ సుదీర్ఘంగా సాగే పార్టీ. ఈ పార్టీలో పాల్గొనాలంటే పెద్ద మొత్తంలో డబ్బు ఖర్చు చేయాల్సి ఉంటుంది. రేవ్ పార్టీలు 24 గంటల నుంచి మూడు రోజుల వరకు నిర్వహిస్తారు. ఒకప్పటి రాక్ ఎన్ రోల్ యుగం, హిప్పీ యుగం, డిస్కో, ర్యాప్ లాగా ఇప్పుడు ఈ రేవ్ యుగం. అయితే వీటన్నిటి కంటే ఈ 'రేవ్' ది ఏ హద్దులు లేని విచ్చలవిడి సంస్కృతి. ఈ రేవ్ పార్టీలో పాల్గొనాలంటే మద్యం సేవించడం, డ్రగ్స్ తీసుకోవడం, విచ్చలవిడిగా వ్యభిచారం చేయడం.. అవసరానికి మించిన ధనం కలిగి ఉండటం లాంటి అవలక్షణాలు ఉండాలి. అందుకే ఈ రేవ్ పార్టీలకు ఎంపిక చేసిన కొంతమందికి మాత్రమే అవకాశం కల్పిస్తారు. గోప్యతపై పూర్తి శ్రద్ధ వహిస్తారు. 'రేవ్' అంటే మంచైనా చెడైనా హద్దు లేకుండా ప్రవర్తించడమే. హద్దులు, జాత్యహంకారం, పక్షపాతం, లింగ భేదం, నియమాలు, ద్వేషం ఇలాంటివి ఏమీ లేకుండా కేవలం ఐక్యత అనే ప్రపంచంలోకి తీసుకెళ్లడమే..! 'రేవ్' సంస్కృతిని సమర్థించుకునే ప్రబుద్ధులు కూడా ఉన్నారు. నిజమే డ్రగ్స్‌కు బానిసలైన మనుషులకు ఇవేవీ ఆలోచించే స్పృహ ఉండదు కదా. దేశానికి వెన్నెముకగా నిలవాల్సిన యువత వేరే ప్రపంచమని సమర్థించుకుంటూ మత్తు పదార్థాలకు బానిసలైతే భావి తరాల పరిస్థితి ఏమవుతుందో ఆలోచించండి.

## డయాగ్నొస్టిక్ సేవలు పునరుద్ధరించాలి..!



కోవిడ్ అనంతరం ప్రజలకు విద్యా, వైద్య, ఉద్యోగ, ఉపాధి సౌకర్యాలు కల్పించడానికి ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయి. మొదటి నుంచి విద్యా, వైద్య సౌకర్యాలను కల్పించటంలో దేశంలో కేరళ రాష్ట్రం ముందంజలో ఉంది. ఆ తర్వాత దేశ రాజధాని ఢిల్లీలో వైద్య సౌకర్యాలు మెరుగ్గా ఉన్నాయి. ఆయన నాయకత్వంలో ఢిల్లీ నలుమూలల బస్తీ దవాఖానలు నెలకొల్పారు. ఉన్నత ప్రమాణాలతో లక్షలాది మంది ప్రజలకు ఉచిత వైద్యం, మందులు అందించడం మొదలు పెట్టారు. ఇవి ఇతర రాష్ట్రాల ముఖ్యమంత్రులకు కూడా స్ఫూర్తిని కలిగించాయి. అందుకే ఢిల్లీ నగరంలోని గల్లీ వైద్యశాలల తరహాలో, తెలంగాణలో అన్ని నగరాలలో బస్తీ దవాఖానాలను గత ప్రభుత్వం ప్రారంభించింది. ఈ రోజుల్లో వైద్యానికి ముందు రోగ నిర్ధారణ పరీక్షలు చేయించుకోవడం అత్యవసరం. గతంలోనైతే ఈ వైద్య పరీక్షలకు తప్పనిసరిగా రోగులు ఖరీదైన ప్రైవేట్ డయాగ్నొస్టిక్ సెంటర్లను ఆశ్రయించక తప్పేది కాదు. అందుకే ఈ సమస్య పరిష్కారం కోసం తెలంగాణలో గత ప్రభుత్వం పూనుకుని ఆధునిక హంగులు గల డయాగ్నొస్టిక్ సెంటర్లు నెలకొల్పి రాష్ట్ర ప్రజలకు ఉచితంగా వైద్య పరీక్షలు చేసేందుకు రాష్ట్రవ్యాప్తంగా 36 డయాగ్నొస్టిక్ కేంద్రాలను ఏర్పాటు చేసి ఉచిత వైద్య పరీక్షలు చేయడం మొదలెట్టింది ఇందులో 134 రకాల వైద్య పరీక్షలు అందుబాటులోకి తెచ్చారు. వైద్య సేవలు అందించటంలో తెలంగాణను దేశంలో ఆదర్శంగా నిలపడానికి ఆనాడు తెలంగాణ ప్రభుత్వం బాగానే కృషి చేసింది. అయితే, ఇవి అందుబాటులోకి వచ్చిన ఆరు నెలల వరకు సజావుగా సాగాయి. కానీ ప్రస్తుతం ఆ డయాగ్నొస్టిక్ కేంద్రాలు నిర్వహణ లోపంతో ఉంటున్నాయి. బిల్లుల చెల్లింపులు ఆలస్యం కావడంతో వీటి సేవలు గత ఆరు నెలలుగా మధ్యలోనే స్థంభించాయి. దీనిపై గత ప్రభుత్వంలో ఆరోగ్య శాఖ మంత్రిగా, ఆర్థిక శాఖ మంత్రిగా పనిచేసిన తన్నీరు హరీష్ రావు.. లక్షలాది మంది పేదలకు ఆర్థిక భారం పడకుండా నాణ్యమైన వైద్య పరీక్షలను అందించిన డయాగ్నొస్టిక్ కేంద్రాలు ఇప్పుడు నిర్వాహణ లోపంతో ఉండటం బాధాకరమని, దేశానికి ఆదర్శంగా నిలిపిన ఈ డయాగ్నొస్టిక్ సెంటర్ల సిబ్బందికి, డాక్టర్లకు గత ఆరు నెలలుగా జీతాలు కూడా చెల్లించలేని దుస్థితిపై ఆయన విచారం వ్యక్తం చేస్తున్నారు.

# భారతీయ వ్యోమగాములకు త్వరలోనే అధునాతన శిక్షణ




భారతీయులను ఇంటర్నేషనల్ స్పేస్ స్టేషన్(ఐఎస్ఎస్)కి పంపే ప్రయత్నంలో భాగంగా భారతీయ వ్యోమగాములకు నాసా త్వరలోనే అధునాతన శిక్షణ అందించనున్నట్టు ఇండియాలోని యూఎస్ రాయబారి ఎరిక్ గార్సెట్టి తెలిపారు. బెంగళూరులో యూఎస్ కమర్షియల్ సర్వీస్, యూఎస్-ఇండియా బిజినెస్ కౌన్సిల్ సంయుక్తంగా నిర్వహించిన 'యూఎస్-ఇండియా స్పేస్ కోఆపరేషన్ కాన్ఫరెన్స్'లో గార్సెట్టి ప్రసంగించారు. అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి ఉమ్మడి ప్రయత్నాన్ని అందించాలనే లక్ష్యంతో ఈ నిర్ణయం తీసుకున్నట్టు తెలిపారు. ఇరు దేశాల మధ్య లోతైన అంతరిక్ష సహకారం అవసరమని నొక్కి చెప్పారు. త్వరలోనే పర్యావరణ వ్యవస్థలు, భూమి ఉపరితలం, సహజ ప్రమాదాలు, సముద్ర మట్టం పెరుగుదల, క్రియోస్ఫియర్‌తో సహా అన్ని వనరులను పర్యవేక్షించడానికి సతీష్ ధావన్ అంతరిక్ష కేంద్రం నుంచి నిసార్ ఉపగ్రహాన్ని ప్రయోగించాలని సూచించారు. భారత అంతరిక్ష ఆర్థిక వ్యవస్థ పరిమాణాన్ని విస్తరించాలన్న ప్రధాని నరేంద్ర మోడీ దార్శనికతను మరింతగా పెంచేందుకు అంతరిక్ష రంగంలో పెట్టుబడులు పెట్టాలని ఇస్రో చైర్మన్ సోమనాథ్ తెలిపారు. అంతరిక్ష యుగం ప్రారంభం నుంచి అంతరిక్ష ప్రయత్నాల్లో భారత్-యూఎస్‌ల మధ్య దీర్ఘకాలిక సహకారాన్ని ఎత్తిచూపిన సోమనాథ్.. సుస్థిర చంద్రుని ఉనికిని నెలకొల్పడానికి రెండు దేశాల నాయకత్వం ఉమ్మడి ప్రయత్నాలను ప్రోత్సహిస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. భారత్ 2040 నాటికి చంద్రునిపై తన సొంత వ్యోమగాములను దింపాలని లక్ష్యంగా పెట్టుకున్నట్టు వెల్లడించారు. 2020 నుంచి భారతదేశ అంతరిక్ష రంగంలో అనేక సంస్కరణలు వచ్చాయని కొనియాడారు. అమెరికాలో అనుసరించిన నమూనాల మాదిరిగానే ప్రభుత్వ-ప్రయివేటు భాగస్వామ్యం ద్వారా రాకెట్స్, ఉపగ్రహాలను తయారు చేస్తున్నామన్నారు. 'భారత్-యూఎస్ భాగస్వాముల మధ్య క్లిష్టమైన సాంకేతికతలలో అంతరిక్ష రంగంలో ఉన్న అనుబంధం నిరంతరం బలపడుతోంది. ఈ భాగస్వామ్యం ద్వారా వ్యాపారానికి దేశీయంగా అందుబాటులో ఉన్న ఎంపికలపై ఎంతో సంతోషిస్తున్నా. అభివృద్ధి చెందుతున్న అంతరిక్ష రంగంలోనూ భారతదేశంతో కనెక్ట్ అవ్వండి' అని పిలుపునిచ్చారు. అంతరిక్షంలో యూఎస్-భారత్ సహకారం, అవకాశాల గురించి యూఎస్ఐబీసీ ప్రెసిడెంట్ అతుల్ కేశప్ మాట్లాడుతూ.. ఇరుదేశాల అంతరిక్ష భాగస్వామ్యంలో ఒక కొత్త అధ్యాయంగా అభివర్ణించారు. వ్యూహాత్మక పొత్తులు, సహకారం ద్వారా అసాధారణమైన మైలురాళ్లను సాధించాలని ఆశాభావం వ్యక్తం చేశారు.

## మోడీ మైసూర్ హోటల్‌లో బస.. బిల్లు చెల్లించనందుకు హోటల్ బెదిరింపులు




మైసూర్ : ప్రధాని మోడీ హోటల్‌లో బస చేసి.. 80 లక్షల రూపాయల బిల్లు చెల్లించనందుకుగాను చట్టపరమైన చర్యలు తీసుకోనున్నట్లు మైసూర్ రాడిసన్ బ్లూ ప్లాజా హోటల్ యాజమాన్యం బెదిరింపులకు దిగింది. వివరాల్లోకి వెళితే.. ప్రధాని మోడీ గతేడాది ఏప్రిల్ నెలలో నేషనల్ టైగర్ కన్జర్వేషన్ అథారిటీ (ఎన్‌టిసిఎ), పర్యావరణ, అటవీ, వాతావరణ మార్పు మంత్రిత్వశాఖ (ఎంఓఇఎఫ్) ఆధ్వర్యంలో నిర్వహించిన 50 సంవత్సరాల ప్రాజెక్టు టైగర్ ఈవెంట్ మైసూర్‌లో జరిగింది. ఈ కార్యక్రమం ఏప్రిల్ 9 నుంచి 11 వరకు జరిగింది. ఈ ఈవెంట్‌ని ప్రారంభించేందుకు ప్రధాని నరేంద్రమోడీ మైసూర్‌కి వచ్చి అక్కడ ఉన్న రాడిసన్ బ్లూ ప్లాజా హోటల్‌లో బస చేశారు. దీనికిగానూ రూ. 80.6 లక్షల రూపాయల బిల్ అయింది. అయితే ఈ బిల్స్‌ని హోటల్‌కి చెల్లించలేదు. ఈ బకాయిలను చెల్లించాలని కర్ణాటక ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్స్ (వైల్డ్ లైఫ్).. న్యూఢిల్లీ ఎన్‌టిసిఎ డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్‌కి లేఖ రాసింది. అయితే ఈ హోటల్ బకాయిలను కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వమే చెల్లించాలని ఎన్‌టిసిఎ తిరిగి ఈ ఏడాది ఫిబ్రవరి 12న లేఖ రాసింది. అయితే బకాయిలు చెల్లించకపోవడంతో మరోసారి మార్చి 22 2024వ తేదీన ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్ (పిసిసిఎఫ్) ప్రిన్సిపల్ సుభాష్ కె. మలే?డే ఎన్‌టిసిఎకు లేఖ రాశారు. సుభాష్ రాసిన లేఖకు సంబంధించి ఎన్‌టిసిఎ సమాధానం ఇవ్వలేదు. ఆ తర్వాత 'ఏడాది గడిచినా హోటల్‌లో బస చేసినందుకు బిల్లు చెల్లించలేదు' అని మే 21న ఈ హోటల్ ఫైనాన్స్ జనరల్ మేనేజర్ డిప్యూటీ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ చీఫ్ బసవరాజుకు లేఖ రాశారు. బకాయిలు సరైన సమయంలో చెల్లించనందుగాను 12.09 లక్షలు, మొత్తం డబ్బు సంవత్సరానికి 18 శాతం వడ్డీతో కలిపి చెల్లించాలని బ్లూ ప్లాజా యాజమాన్యం లేఖలో పేర్కొంది. ఈ బకాయిల్ని ఈ ఏడాది జూన్ 1వ తేదీ లోపు చెల్లించని పక్షంలో చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హోటల్ యాజమాన్యం బెదిరించింది. అయితే ఈ కార్యక్రమం కేంద్ర ప్రభుత్వం నిర్వహించిందన్న కారణంతో.. రాష్ట్ర ప్రభుత్వం ఈ హోటల్‌కి చెల్లించే బకాయిల్ని చెల్లించేందుకు తిరస్కరించిందని ఫారెస్ట్ చీఫ్ బసవరాజు అన్నారు.

## 15 రోజుల్లో 50 మందికి పైగా మృతి...



డెహ్రాడున్ : ఉత్తరాఖండ్‌లో ఈ నెల 10న ప్రారంభమైన చార్‌ధామ్ యాత్రకు యాత్రికులు పెద్ద సంఖ్యలో తరలివెళ్తున్నారు. అయితే, అక్కడి ప్రతికూల పరిస్థితులను తట్టుకోలేక గత 15 రోజుల వ్యవధిలో 52 మంది యాత్రికులు ప్రాణాలు కోల్పోయారు. ఈ విషయాన్ని గర్వాల్ కమిషనర్ వినరుశంకర్ పాండే తెలిపారు. వీరిలో ఎక్కువమంది 60 ఏళ్లకు పైబడినవారేనని చెప్పారు. ఎక్కువ మంది గుండెపోటు కారణంగా చనిపోయినట్లు ఆయన తెలిపారు. గంగోత్రిలో ముగ్గురు, యమునోత్రిలో 12 మంది, బద్రీనాథ్‌లో 14 మంది, కేదార్‌నాథ్‌లో 23 మంది మరణించినట్లు పేర్కొన్నారు. 50 ఏళ్లకు పైబడి చార్‌ధామ్ యాత్రికులకు వెళ్లేవారు తప్పనిసరిగా వైద్యపరీక్షలు చేయించుకోవాలని ఆయన సూచించారు. మార్గమధ్యంలోనూ స్క్రీనింగ్ టెస్టులు నిర్వహస్తున్నామని, ఫిట్‌నెస్ సరిపోకపోతే ప్రయాణించవద్దని చెబుతున్నామని అన్నారు. అప్పటికీ యాత్రను కొనసాగించాలని భావిస్తే.. వారితో లేఖ రాయించుకొని ప్రయాణానికి అనుమతిస్తున్నామని చెప్పారు. ఈ ఏడాది ఇప్పటివరకు 9,67,302 మంది యాత్రికులు చార్‌ధామ్‌ను సందర్శించినట్లు తెలిపారు. ఈ యాత్ర యమునోత్రి నుంచి మొదలై గంగోత్రి, కేదార్‌నాథ్ మీదుగా సాగుతూ బద్రీనాథ్ వద్ద ముగుస్తుంది.

## బ్రిటన్ ముందస్తు సాధారణ ఎన్నికలు...



జులై 4న సార్వత్రిక ఎన్నికలు జరుగుతాయని బ్రిటన్ ప్రధాని రిషి సునాక్ బుధవారం చేసిన ప్రకటన తన సొంత కన్జర్వేటివ్ ఎంపీలకు కూడా షాక్ ఇచ్చింది. పోల్స్‌లో ప్రతిపక్ష లేబర్ పార్టీ కంటే టోరీలు 20 పాయింట్లు వెనుకబడి ఉండటంతో మంత్రులు, వెనుక బెంచ్‌లు ఈ నిర్ణయాన్ని "పిచ్చి"గా పేర్కొన్నారు. ప్రధాన మంత్రి తన ప్రకటన చేయడానికి కుండపోత వర్షంలో డౌనింగ్ స్ట్రీట్ వెలుపల నిలబడటానికి ఒక గంట కంటే తక్కువ సమయంలో పిలిచే క్యాబినెట్ సమావేశం వరకు సునాక్ సన్నిహిత మంత్రివర్గ మిత్రులు చీకటిలో ఉంచబడ్డారు. ఏది ఏమైనప్పటికీ, సునాక్ నిర్ణయం, దాని అమలు వేగం, గోప్యత బ్రిటీష్ పాలక వర్గం, యుఎస్‌లోని దాని సామ్రాజ్యవాద మిత్రపక్షాల లెక్కలతో ముడిపడి ఉన్నాయి. యుద్ధంపై పెరుగుతున్న వ్యతిరేకతను నివారించడానికి, భారీ తీవ్రతరం కోసం రాజకీయ ఫ్రేమ్‌వర్క్‌ను రూపొందించడానికి ముందస్తు ఎన్నికలు అవసరం. రష్యాతో వివాదం.తన ప్రకటనలో, ఉక్రెయిన్‌లో రష్యాకు వ్యతిరేకంగా నాటో వాస్తవిక యుద్ధాన్ని వేగంగా పెంచడం తన పరిశీలనలలో ప్రధానమైనది అని సునాక్ స్పష్టం చేశాడు. "ప్రచ్ఛన్న యుద్ధం ముగిసినప్పటి నుంచి ప్రపంచం మరింత ప్రమాదకరంగా ఉన్న సమయంలో ఈ ఎన్నికలు జరుగుతాయి" అని ఆయన ప్రకటించారు. "పుతిన్ రష్యా ఉక్రెయిన్‌లో క్రూరమైన యుద్ధం చేస్తోంది, అతను విజయం సాధిస్తే అక్కడ ఆగదు."""మధ్యప్రాచ్యంలో ఇస్లామిస్ట్ తీవ్రవాద శక్తులు ప్రాంతీయ, అంతిమంగా ప్రపంచ స్థిరత్వాన్ని బెదిరిస్తున్నాయి," అయితే "చైనా సాంకేతికతలో ఆధిక్యాన్ని దొంగిలించడం ద్వారా 21వ శతాబ్దంలో ఆధిపత్యం చెలాయించాలని చూస్తోంది, వలసలు సమగ్రతను బెదిరించేందుకు శత్రు రాజ్యాలు ఆయుధాలు చేస్తున్నాయి.

## రఫాపై దాడులు ఆపండి....!




**హేగ్ :** రఫాపై ఇజ్రాయిల్ సాగిస్తున్న నరహంతక దాడులకు తక్షణమే నిలిపివేయాలని అంతర్జాతీయ న్యాయస్థానం (ఐసిజె) ఆదేశించింది. నగరంలో మానవతా పరిస్థితి మరింత దిగజారక ముందే దాడులను అరికట్టాలని కోర్టు రూలింగ్ ఇచ్చింది. గాజాలో కాల్పుల విరమణ జరిగేలా చూడాలని కోరుతూ దక్షిణాఫ్రికా దాఖలు చేసిన పిటిషన్‌ను విచారించిన హేగ్‌లోని అంతర్జాతీయ న్యాయస్థానం శుక్రవారం ఈ మేరకు ఆదేశాలు జారీ చేసింది. పౌర మరణాలను నివారించేందుకే ముందుగా ఖాళీచేయాలని ఆదేశించామని ఇజ్రాయిల్ మిలిటరీ చేసిన వాదన నమ్మశక్యంగా లేదని కోర్టు పేర్కొంది. కోర్టు ఆదేశాన్ని ఐసిజె చీఫ్ నవాఫ్ సలామ్ చదివి వినిపించారు.

## భగ్గుమన్న అదానీ బొగ్గు స్కామ్


ఫైనాన్షియల్ టైమ్స్‌లో వెలువడిన కథనం ప్రకారం ఇండోనేషియాలో తక్కువ నాణ్యత కలిగిన బొగ్గును 2014లో ఒక మైనింగ్ గ్రూప్ నుండి అదానీ సంస్థ కొనుగోలు చేసింది. ఇండోనేషియా షిప్‌మెంట్‌లో కిలో బొగ్గుకు 3500 క్యాలరీలు కలిగి ఉన్నట్టు ఇన్‌వాయిస్‌లో పేర్కొంది. కానీ అదే షిప్‌మెంట్‌ను తమిళనాడు జనరేషన్ అండ్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీకి విక్రయించేటప్పుడు కిలో బొగ్గుకు 6 వేల క్యాలరీలుగా చూపి, అత్యంత నాణ్యమైన బొగ్గుగా నమ్మించి మోసగించింది. కేంద్ర ప్రభుత్వ పెద్దలకు అదానీకి అత్యంత సన్నిహిత సంబంధాలున్నాయన్న ఆరోపణలు గత కొన్నేళ్లగా వస్తున్న సంగతి తెలిసిందే. శ్రీలంక ప్రభుత్వంపై కూడా భారత్ నుంచి ఒత్తిడి వచ్చిందన్న ఆరోపణలు గతంలో సంచలనం కలిగించాయి. అయితే ఆ తరువాత శ్రీలంక అందులో వాస్తవాలు లేవని వివరణ ఇచ్చుకుంది. ఇదిలా ఉండగా అదానీ బొగ్గు స్కామ్ ఇప్పుడు భగ్గుమంటోంది. అదానీ గ్రూపు సరఫరా చేస్తున్న బొగ్గు నాణ్యత తక్కువగా వుందని ఆర్గనైజ్డ్ క్రైమ్ అండ్ కరపన్ రిపోర్టింగ్ ప్రాజెక్టు (ఒసిసిఆర్‌పి) వెల్లడించిన విషయాలు రాజకీయ, అధికార వర్గాల్లో అలజడిని సృష్టించాయి. 2014 జనవరి అక్టోబర్ మధ్య తమిళనాడు తీరంలో దిగిన కనీసం 24 సరకులు వాస్తవానికి తక్కువ ధరకే వున్నాయని ఒసిసిఆర్‌పి వెల్లడించింది. ఇండోనేషియా నుంచి రెండు వారాల సముద్ర యానం తర్వాత ఎన్నూర్ నౌకాశ్రయానికి బల్క్ క్యారియర్ చేరుకుంది. ఇది తమిళనాడు రాష్ట్ర విద్యుత్ సంస్థ కోసం ఉద్దేశించిన 69,925 టన్నుల బొగ్గును తీసుకు వెళుతున్నట్లు ఒసిసిఆర్‌పి తెలియజేసింది. అయితే బొగ్గు ధర మూడు రెట్లు పెరిగి టన్నుకు 91.91 డాలర్లకు చేరుకుంది. నాణ్యత కూడా చాలా తక్కువగా వుందని తేలింది. ఇండోనేషియా నుంచి తక్కువ క్యాలరీలు కలిగిన నాసిరకం బొగ్గును కొనుగోలు చేసి తమిళనాడు జనరేషన్ అండ్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ (టాన్‌జెడ్ కో)కి ఎక్కువ క్యాలరీలు కలిగిన బొగ్గుగా నమ్మించి విక్రయించే కుంభకోణం ఇప్పు డు బయటపడింది. ఈ కుంభకోణంలో రవాణా ఖర్చులు పోను అదానీ సంస్థ రెండింతలకు పైగా సొమ్ము చేసుకున్నట్టు ప్రముఖ బిజినెస్ డైలీ ఫైనాన్షియల్ టైమ్స్ సంచలన వార్తా కథనం మంగళవారం వెలువడింది. ఇందులో అవినీతి ఆరోపణలతో పాటు పర్యావరణానికి ప్రమాదం కలిగించే అంశం కూడా వెలుగులోకి వచ్చింది. దీనిపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ స్పందించారు. ఇండియా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నెల రోజుల్లోనే ఈ కుంభకోణంపై దర్యాప్తు చేపడతామని, పార్లమెంటరీ సంయుక్త కమిటీచే విచారణ చేయిస్తామని ప్రకటించారు. ఫైనాన్షియల్ టైమ్స్‌లో వెలువడిన కథనం ప్రకారం ఇండోనేషియాలో తక్కువ నాణ్యత కలిగిన బొగ్గును 2014లో ఒక మైనింగ్ గ్రూప్ నుండి అదానీ సంస్థ కొనుగోలు చేసింది. ఇండోనేషియా షిప్‌మెంట్‌లో కిలో బొగ్గుకు 3500 క్యాలరీలు కలిగి ఉన్నట్టు ఇన్‌వాయిస్‌లో పేర్కొంది. కానీ అదే షిప్‌మెంట్‌ను తమిళనాడు జనరేషన్ అండ్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీకి విక్రయించేటప్పుడు కిలో బొగ్గుకు 6 వేల క్యాలరీలుగా చూపి, అత్యంత నాణ్యమైన బొగ్గుగా నమ్మించి మోసగించింది. కొనుగోలు చేసిన ధర కన్నా మూడింతలు ఎక్కువ ధరకు అమ్మడం ఇక్కడ గమనించాల్సిన విషయం. అయితే ఇవేవీ ఇక్కడ బయటపడకుండా కేంద్ర ప్రభుత్వ పెద్దలు అడ్డుకుంటున్నారన్న ఆరోపణలు ముమ్మరంగా ఉన్నాయి. దీనికి కారణం ప్రధాని మోడీకి అదానీ అత్యంత సన్నిహితుడు కావడమేనని విపక్షం కాంగ్రెస్ ఆరోపిస్తోంది. ఇదే కాదు అదానీపై జరుగుతున్న అన్ని రకాల దర్యాప్తులు ఇక్కడ బయటపడడం లేదు. 2021 నుంచి 2023 వరకు భారత్‌కు మార్కెట్ ధర కంటే ఎక్కువ రేటుకు బొగ్గును ఎగుమతి చేసేందుకు అదానీ సంస్థ మధ్యవర్తులకే 300 కోట్ల డాలర్లు చెల్లించినట్టు ఫైనాన్షియల్ టైమ్స్ కథనం పేర్కొంది. ఇక బొగ్గు ఆధారిత విద్యుత్ కేంద్రాల చుట్టూ పర్యావరణం ఏ విధంగా నాశనమౌతోందో లాన్సెట్‌లో వెలువడిన అధ్యయనం వెల్లడిస్తోంది. బొగ్గు వాయు కాలుష్యంతో ఏటా 20 లక్షలకు పైగా భారతీయులు ప్రాణాలు కోల్పోతున్నారని 2022లో లాన్సెట్‌లో వెలువడిన అధ్యయనం తేల్చింది. అలాగే ఈ విద్యుత్ కేంద్రాల చుట్టూ వందల కిలో మీటర్ల పరిధిలో శిశు మరణాలు కూడా అత్యధికంగా పెరిగాయని అధ్యయనం పేర్కొంది. ఇంత భారీ ఎత్తున అదానీ బొగ్గు కుంభకోణం జరుగుతున్నా ఇడి, సిబిఐ, ఐటి సంస్థలు మౌనంగా ఉండడాన్ని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ తీవ్రంగా ఆక్షేపిస్తున్నారు. ఎన్నికల్లో ఇండియా కూటమికి మద్దతు పెరుగుతుండడం చూసి ఇలాంటి స్కామ్‌లు బయటపడుతున్నాయని ఆయన వ్యాఖ్యానించారు. ఈ కుంభకోణంలో లూటీ అయిన వేల కోట్ల రూపాయలను తిరిగి తప్పనిసరిగా రాబట్టగలుగుతామని ఆయన చెబుతున్నారు. శ్రీలంక ప్రభుత్వంపై కూడా భారత్ నుంచి ఒత్తిడి వచ్చిందన్న ఆరోపణలు గతంలో సంచలనం కలిగించాయి. అయితే ఆ తరువాత శ్రీలంక అందులో వాస్తవాలు లేవని వివరణ ఇచ్చుకుంది. ఇదిలా ఉండగా అదానీ బొగ్గు స్కామ్ ఇప్పుడు భగ్గుమంటోంది. అదానీ గ్రూపు సరఫరా చేస్తున్న బొగ్గు నాణ్యత తక్కువగా వుందని ఆర్గనైజ్డ్ క్రైమ్ అండ్ కరపన్ రిపోర్టింగ్ ప్రాజెక్టు (ఒసిసిఆర్‌పి) వెల్లడించిన విషయాలు రాజకీయ, అధికార వర్గాల్లో అలజడిని సృష్టించాయి. 2014 జనవరి అక్టోబర్ మధ్య తమిళనాడు తీరంలో దిగిన కనీసం 24 సరకులు వాస్తవానికి తక్కువ ధరకే వున్నాయని ఒసిసిఆర్‌పి వెల్లడించింది. ఇండోనేషియా నుంచి రెండు వారాల సముద్ర యానం తర్వాత ఎన్నూర్ నౌకాశ్రయానికి బల్క్ క్యారియర్ చేరుకుంది. ఇది తమిళనాడు రాష్ట్ర విద్యుత్ సంస్థ కోసం ఉద్దేశించిన 69,925 టన్నుల బొగ్గును తీసుకు వెళుతున్నట్లు ఒసిసిఆర్‌పి తెలియజేసింది. అయితే బొగ్గు ధర మూడు రెట్లు పెరిగి టన్నుకు 91.91 డాలర్లకు చేరుకుంది.

# మనిషికి సంపూర్ణ నిద్ర ఎన్నిగంటలు...?



గొప్ప వ్యక్తులు జీవితంలో గొప్ప విషయాలను గురించి చెబుతుంటారు. వీటిలో మొదటిది ఆరోగ్యకరమైన శరీరం, రెండవది మంచి నిద్ర. కానీ నేటి కాలంలో మంచి నిద్ర పొందడం పెద్ద సమస్యగా మారింది. చెడు జీవనశైలి, ఫోన్ వాడకం, మాదకద్రవ్యాలు తీసుకోవడం మంచి నిద్రను రానివ్వవు. నిద్రలేమి కూడా అనేక వ్యాధులకు కారణమవుతోంది. దీనివల్ల ఊబకాయం, మధుమేహం, గుండె జబ్బులు, మానసిక ఆరోగ్యం క్షీణించి ప్రజలు బాధితులుగా మారుతున్నారు. సోషల్ మీడియా యుగంలో నిద్రలేమి ఒక వ్యాధిగా మారుతోంది. ఈ సమస్య నుంచి బయటపడేందుకు ప్రజలు మందులు వేసుకుంటున్నారు. మరికొంతమంది సంవత్సరాలుగా చికిత్స తీసుకుంటారు. అయితే మంచి నిద్ర అంటే ఏమిటి, ఎన్ని గంటలు ఉండాలి, మంచి నిద్ర ఎలా పొందవచ్చు. ఇలాంటి అనేక ప్రశ్నలు చాలా మందికి వస్తుంటాయి. మరి ఆ సందేహాలకు సమాధానాలు ఏంటో ఇప్పుడు తెలుసుకుందాం. అమెరికన్ అకాడమీ ఆఫ్ స్లీప్ మెడిసిన్ ప్రకారం ఒక వ్యక్తి రోజుకు కనీసం 8 గంటలు నిద్రపోవాలి. చాలా మంది చాలా గంటలు నిద్రించడానికి ప్రయత్నిస్తారు. కానీ ప్రతి ఒక్కరు అంతగా నిద్రపోరు. చాలా మంది వ్యక్తులు కేవలం 4 గంటలు మాత్రమే నిద్రపోతారు. కేవలం ఈ కాస్త సమయంలోనే తమ నిద్రను పూర్తి చేస్తారు. అసలు అది ఏలా సాధ్యం, మరి 8 గంటలు నిద్రపోయే వారికి, 4 గంటలు నిద్రపోయేవారి మధ్య తేడా ఏంటో ఇప్పుడు తెలుసుకుందాం. నిద్రపోయే గంటలు కాకుండా నిద్ర నాణ్యత ముఖ్యమని వైద్యనిపుణులు చెబుతున్నారు. చాలా వరకు పరిశోధనలు ఏడెనిమిది గంటల నిద్ర ఉత్తమమని చెబుతున్నాయి. అయితే ఇది నిజంగా వ్యక్తి పై ఆధారపడి ఉంటుంది. కొంతమంది వ్యక్తులు రాత్రుళ్లు 8 లేదా అంతకంటే తక్కువ గంటలు నిద్రపోతారు. కానీ వారు పూర్తిగా రిఫ్రెష్‌గా ఉంటారు. మరికొందరికి విశ్రాంతి తీసుకోవడానికి 8 గంటల కంటే ఎక్కువ సమయం పడుతుంది. అయినా వారి నిద్ర పూర్తికాక డ్రౌసీగా ఉంటారు. మరి కొంతమంది కేవలం 4 గంటల్లోనే నిద్రను పూర్తి చేసుకుంటారు. అయితే విశ్రాంతి తీసుకునే వ్యక్తి ఎంత సేపు గాఢ నిద్ర నిద్రపోతాడనే దాని పై ఆధారపడి ఉంటుంది. ఎక్కువ సమయం గాఢంగా నిద్రపోయేవారు 4 గంటల పాటు నిద్రిస్తే సరిపోతుందంటున్నారు నిపుణులు. వారిని డీప్ స్లీపర్స్ అంటారు. అలాంటి వ్యక్తులు తక్కువ నిద్రపోయిన తర్వాత కూడా ఎటువంటి అనారోగ్య సమస్యలను ఎదుర్కోరు. అయితే తేలికగా నిద్రపోయే వారు 7 నుండి 8 గంటల పాటు నిద్రపోయిన తర్వాత కూడా అసంపూర్ణమైన నిద్రను అనుభవిస్తారు. వీటిని లైట్ స్లీపర్స్ అంటారు.

## గోళ్లకు కూడా మసాజ్ అవసరమే...!



ఈమధ్య కాలంలో గోళ్లు పెంచడం ఫ్యాషన్ గా మారిపోయింది. ఒకప్పుడు అమ్మాయిలు మాత్రమే గోళ్లు పెంచే వారు. వాటికి నెయిల్ పాలిష్, ప్రత్యేక రంగులతో అలంకరించే వారు. కానీ ఇప్పుడు పురుషులు కూడా స్త్రీలకు సమానంగా గోళ్లు పెంచుతున్నారు. అయితే గోళ్లకు కూడా మసాజ్ చేయడం అవసరం అంటున్నారు వైద్య నిపుణులు. గోళ్లు పెంచే క్రమంలో కొన్ని పనులకు దూరంగా ఉండాలని సూచిస్తున్నారు. పైగా గోళ్లు పెరిగేందుకు కొన్ని ప్రత్యేకమైన లేపనాలు కూడా వాడాలని సూచిస్తున్నారు. చేతికి ఉన్న గోళు పెరగాలంటే వాటిని ఎక్కువగా నీటిలో తడవనీయకూడదు. ఎప్పటికప్పుడు చేతిని పొడిగా ఉంచేకోవాలి. గోళ్లలో తేమ లేకుండా, మట్టి లేకుండా శుభ్రపరుచుకోవాలి. క్రమంగా ఒక షేప్ లో కత్తిరిస్తూ ఉండటం వల్ల సరిగా పెరుగుతాయి. అలాగే గోళ్లు పెరగేందుకు మాయిశ్చరైజర్ లాంటి లోషన్లు ప్రతి రోజు పూస్తూ ఉండాలని చెబుతున్నారు డాక్టర్లు. అప్పుడే అవి మృదువుగా, బలంగా పెరుతాయని సూచిస్తున్నారు. అలాగే బాగా గోళ్లను పెంచిన వారు బిగుతుగా ఉన్న డబ్బాల మూతలు తీయడానికి గోళ్లను ఉపయోగించకూడదు. ఇలా చేయడం వల్ల ఒత్తిడికి గురై గోళు విరిగిపోయే ప్రమాదం ఉంది. లేదా పూర్తిగా గోరు ఊడిపోయి తీవ్రమైన రక్తస్రావం జరిగి ఇబ్బందులు ఎదుర్కొంటారు. వాటిని పెంచేటప్పుడు నిర్వహణ కూడా ప్రధానం అని చెబుతున్నారు.

## వీరికి సంజీవని ఈ పండు..!




రక్తంలో చక్కెర స్థాయిలను సహజంగా నియంత్రించడానికి అనేక మార్గాలు ఉన్నాయి. వాటిలో ఒకటి పండ్లు తినడం. కొన్ని పండ్లను తీసుకోవడం వల్ల సహజంగా మీ శరీరానికి ఆరోగ్య ప్రయోజనాలు లభిస్తాయి. అలాంటి వాటిలో అవకాడో ఒకటి. దీనిని బటర్ ఫ్రూట్ అని కూడా పిలుస్తారు. ఈ పండు మన శరీరానికి చాలా పోషకాలను అందిస్తుంది. అవకాడోలో కూరగాయల మాదిరిగానే ఆరోగ్యకరమైన పదార్థాలు ఉంటాయి. ఇందులో కొవ్వు అధికంగా ఉన్నప్పటికీ, ఇది మీ శరీరాన్ని అదనపు కొవ్వు నుండి రక్షిస్తుంది. మీ శరీరం ఫోలిక్ యాసిడ్ వంటి విటమిన్లను ఉత్పత్తి చేయడంలో సహాయపడుతుంది. కాబట్టి మీరు ఈ పండును పచ్చిగా తినవచ్చు. అవకాడో మీ శరీరంలో రక్తంలో చక్కెర స్థాయిలను స్థిరీకరించడానికి సహాయపడుతుంది. ఇది కొలెస్ట్రాల్, ట్రైగ్లిజరైడ్ స్థాయిలను కూడా నియంత్రణలో ఉంచుతుంది. అవకాడోను క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల స్ట్రోక్ లేదా గుండె జబ్బులు వచ్చే ప్రమాదం తగ్గుతుంది. అవకాడోలో ఉండే కొవ్వు ఆమ్లాలు, లైపేస్ ఎంజైమ్ శరీరంలోని కొవ్వును తగ్గించడంలో సహాయపడుతుంది. అవకాడోలో విటమిన్ బి, విటమిన్ కె, విటమిన్ ఇ, విటమిన్ సి పుష్కలంగా ఉన్నాయి. అవకాడోలో ఉండే పొటాషియం మిమ్మల్ని ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడుతుంది. మీ రక్తపోటును అదుపులో ఉంచుతుంది.

## ఆ సమస్య ఉన్నవారు దానిమ్మ పండు ప్రమాదమే..!



చూడగానే ఎర్రగా నోరూరించే పండు దానిమ్మ. ఈ పండుని తినడానికి అందరు ఇష్టపడతారు. దానిమ్మ పండును తినడం వల్ల ఆరోగ్యంగా ఉంటారు. ఐరన్ లోపంతో బాధపడేవారు దీన్ని ప్రతి రోజూ తీసుకోవడం వల్ల శరీరంలో రక్త లోపం ఉండదు. ప్రతిరోజు దానిమ్మ పండును తీసుకోవడం వల్ల శరీరంలో ఎనర్జీ మెయింటైన్ అవుతుంది. దానిమ్మ పండును తినడం వల్ల అనేక ఇతర ప్రయోజనాలు కూడా ఉన్నాయి. అయితే అందరికీ ప్రతిరోజు దానిమ్మ పండును తినడం హానికరమని చెప్పబడింది. ఈ క్రమంలో ఆరోగ్య నిపుణులు ఏం చెబుతున్నారంటే అటువంటి సమస్యలు ఉన్నవారు దానిమ్మ పండుని ఎక్కువ మోతాదులో తీసుకోవద్దు అంటున్నారు. దానిమ్మ పండును అలర్జీ సమస్యలతో బాధపడేవారు తినకుండా ఉంటే మంచిదని చెబుతున్నారు. ఎందుకంటే అలర్జీలతో బాధపడేవారు దానిమ్మ పండ్లు తింటే శరీరంలో రక్తాన్ని పెంచడం వల్ల మరింత ఎక్కువగా ఇబ్బంది పడాల్సి వస్తుంది. దీంతో ఎర్రటి దద్దుర్లు వచ్చే అవకాశం ఉందంటున్నారు. దానిమ్మ శీతలీకరణ ప్రభావాన్ని కలిగి ఉంటుంది. కాబట్టి రక్త ప్రసరణ మందగించే అవకాశం ఉంటుంది. అందుకే తక్కువ రక్తపోటు ఉన్నవారు దానిమ్మ పండ్లు తినకూడదని సలహా ఇస్తున్నారు. హై బీపీ ఉన్నవారికి దానిమ్మ పండ్లు తినడం మేలు చేస్తుంది కానీ, లో బీపీ ఉన్నవారు దానిమ్మ పండ్లు తింటే హాని కలిగిస్తోందంట. దానిమ్మ పండ్లు తినాలి అనుకునేవారు ఎసిడిటీ సమస్యతో బాధపడితే దానిమ్మ పండును తినకుండా ఉంటేనే మంచిదని సూచిస్తున్నారు. దానిమ్మలో ఉండే ఆమ్లత్వ లక్షణాలు ఎసిడిటీని మరింత పెంచి అనారోగ్యాన్ని కలిగిస్తుంది. మలబద్ధకంతో బాధ పడేవారు ఈ పండ్లు ప్రతిరోజు తినడం మంచిది కాదు. తింటే వారి సమస్య మరింత తీవ్రతరమవుతుంది. ఇన్ఫ్లుఎంజా సమస్యతో లేదా దగ్గుతో బాధపడేవారు వీటిని తినకూడదు. ఇది ఇన్ఫెక్షన్‌ను మరింత పెంచుతుంది. కాబట్టి పైన పేర్కొన్న అనారోగ్య సమస్యలు ఉన్నవారు దానిమ్మ పండ్లు తినకుండా ఉండాలని సలహా ఇవ్వబడింది. ఈ కథనం వైద్య నిపుణుల సూచనలు మరియు ఇంటర్నెట్‌లో అందుబాటులో ఉన్న అంశాల ఆధారంగా రూపొందించబడింది. దీనిని 'దిశ' ధృవీకరించలేదు.


## బుజ్జాయి కళ్లు ఆరోగ్యంగా ఉండాలంటే...



మన శరీరంలోని ముఖ్యమైన అవయవాలలో కన్ను ఒకటి. చూపు లేని లోకం అంధకారం అని పెద్దలు అందుకే అంటారు. కాబట్టి కంటి సంరక్షణ చాలా ముఖ్యం. ముఖ్యంగా నేటి డిజిటల్ యుగంలో పిల్లలు చిన్నప్పటి నుంచే ఫోన్ స్క్రీన్‌కు అలవాటు పడుతున్నారు. దీంతో పిల్లల కళ్ళు బాల్యం దశలోనే ప్రమాదంలో పడుతున్నాయి. కాబట్టి చిన్న వయసు నుంచే పిల్లల కళ్లకు తగిన జాగ్రత్తలు తీసుకోకుంటే వయసు పెరిగే కొద్దీ సమస్యలు మరింత తీవ్రతరం అవుతాయి. మీ కంటిపాప చూపును జాగ్రత్తగా చూసుకోవడం చాలా ముఖ్యం. ఇందుకోసం ఆయుర్వేదాన్ని ఆశ్రయించవచ్చు. మంచి కంటి చూపుకు, కంటి సంరక్షణకు ఆయుర్వేద నివారణలు ఎంతో ఉపయోగపడతాయి. తర్పన్ అనేది ఒక రకమైన ఆయుర్వేద చికిత్స. ఇది కళ్ళను తేమగా ఉంచడానికి, దృష్టిని మెరుగుపరచడానికి సహాయపడుతుంది. ఇది కంటి దురదను తగ్గించడంలో కూడా సహాయపడుతుంది. దీనిని ఎలా వినియోగించాలంటే.. నెయ్యిని కళ్లపై నెమ్మదిగా రాసి, ఆ తర్వాత గోరువెచ్చని నీటితో కళ్లను కడగాలి. ఇలా క్రమం తప్పకుండా చేయడం వల్ల కళ్లకు చాలా మంచిది. కళ్లలోకి చేరే రకరకాల దుమ్ము, కాలుష్య కారకాలను తొలగించి కళ్లను ఆరోగ్యంగా ఉంచుతుంది. అయితే అధిక వేడి, చల్లటి నెయ్యిన కళ్లకు ఎప్పుడూ పూయకూడదు. అలాగే కళ్లపై ప్రత్యక్ష సూర్యకాంతి పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. పిల్లల కళ్లలోకి యువి కిరణాలు నేరుగా పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. సూర్యుడి నుండి కళ్ళను రక్షించడం కూడా అవసరమే. నేటి యుగంలో పిల్లల ముందు టీవీ, ల్యాప్‌టాప్, మొబైల్ స్క్రీన్‌లు కనిపిస్తున్నాయి. వాటిని నివారించలేం. అయితే పిల్లలను స్క్రీన్‌కు దూరం ఉంచడం మీ చేతుల్లో పనే. ఇది మీ పాపాయి కళ్లను కొంత వరకు కాపాడుతుంది. ఆయుర్వేదం ప్రకారం సోంపు గింజలు తినడం కళ్ళకు ఎంతో మేలు జరుగుతుంది. సోంపు గింజలు నోటి దుర్వాసనను తొలగించడంలో కూడా ఉపయోగపడతాయి.


## జీర్ణ సమస్యలతో బాధపడుతున్నారా...?

ఏడాది పొడవునా మార్కెట్‌లో లభించే పండ్లలో ఖర్జూరం ఒకటి. వివిధ రకాల ఖర్జూరాలు మార్కెట్లో లభిస్తుంటాయి. అన్ని రకాల ఖర్జూరాలు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. అందుకే వీటిని 'సూపర్ ఫుడ్' అని కూడా పిలుస్తారు. ప్రతిరోజూ ఖర్జూరం తినడం వల్ల శరీరానికి అనేక ప్రయోజనాలు చేకూరుతాయి. రోజూ ఖర్జూరం తినడం వల్ల కలిగే ప్రయోజనాలు ఇక్కడ తెలుసుకుందాం.. ఖర్జూరంలో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇందులో మెగ్నీషియం, పొటాషియం, కాపర్, మాంగనీస్, విటమిన్ బి6, కె అధికంగా ఉంటాయి. విటమిన్లు, ఖనిజాలు సమృద్ధిగా ఉండే ఖర్జూరంలో పోషక విలువలు చాలా ఎక్కువ. ఖర్జూరం తినడం వల్ల ఫ్రక్టోజ్, సుక్రోజ్ వంటి చక్కెరలు శరీరంలోకి ప్రవేశిస్తాయి. శరీరానికి వెంటనే శక్తి అందుతుంది. అందుకే ఉపవాసం తర్వాత ఖర్జూరం తినడం మంచిది. ఖర్జూరం పొట్టకు చాలా మంచిది. ఖర్జూరాలు జీర్ణక్రియలో సహాయపడతాయి. జీర్ణవ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతాయి. పీచు పుష్కలంగా ఉండటం వల్ల మలబద్ధకం నుంచి కూడా



ఉపశమనం లభిస్తుంది. ఖర్జూరం గుండె ఆరోగ్యాన్ని కూడా కాపాడుతుంది. యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉండే ఖర్జూరాలు హృదయనాళ వ్యవస్థకు చాలా మేలు చేస్తాయి. రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించే శక్తి కూడా ఖర్జూరాలకు అధికంగా ఉంటుంది. ఖర్జూరంలో చక్కెర ఉన్నప్పటికీ ఇవి రక్తంలో చక్కెరను పెంచవు. అయినప్పటికీ డయాబెడిస్ పేషెంట్లు వీటిని తీసుకునే ముందు వైద్యుల సలహా తీసుకోవడం మంచిది. ఖర్జూరాలు మెదడు ఆరోగ్యాన్ని పెంచడానికి, మెదడు పనితీరును పెంచడంలో సహాయపడతాయి.

## భర్త ఇలా చేస్తే భార్యకు నార్మల్ డెలవరీ ఖాయం..!



మాతృత్వం గొప్పతనం మాటల్లో చెప్పలేనిది. అమ్మ, నాన్నలము కాబోతున్నాం అనే ఆ ఫీలింగ్ గురించి ఎంత చెప్పినా తక్కువే. ఇక తమకు పుట్టబోయే బిడ్డ కోసం ఆ కపుల్స్ ఎన్నో కలలు కంటారు. అంతే కాకుండా తమ భార్య చాలా ఆరోగ్యంగా ఉండి, ఆరోగ్యకరమైన బిడ్డకు జన్మనివ్వాలని ప్రతి భర్త కోరుకుంటాడు. అయితే ఇప్పుడున్న మహిళలు చాలా మంది సిజేరియన్ అంటే భయపడుతున్నారు. ఆ తర్వాత వచ్చే గర్భాశయ ప్రాబ్లమ్స్, ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని సీ సెక్షన్‌కు నో చెబుతున్నారు. నార్మల్ డెలవరీ కోసం చాలా ట్రై చేస్తున్నారు. అంతే కాకుండా చెకప్ టైమ్‌లో కూడా డాక్టర్స్‌ను నార్మల్ డెలవరీ టిప్స్ చెప్పని అడుగుతుంటారు. ఎలాంటి టిప్స్ పాటిస్తే నార్మల్ డెలవరీ అవుద్ది? ఎన్నో నెల నుంచి నార్మల్ డెలవరీ కోసం చిట్కాలు పాటించాలి. ఎలాంటి ఫుడ్ తీసుకోవాలి. ఇలా చాలా రకాలుగా వారికి వారే ప్రశ్నలు వేసుకుంటారు. అయితే తన భార్యకు నార్మల్ డెలవరీ కావాలంటే భర్త పక్కన ఉండి తప్పకుండా ఇలాంటి టిప్స్ ఫాలో కావాలి అంట. అవి ఏంటో ఇప్పుడు చూద్దాం. భర్త తన పేరెంట్స్ ఉన్నారుగా అని లైట్ తీసుకోకుండా తన భార్యకు ఎప్పుడూ దగ్గరిగా ఉండాలంట. ప్రతి విషయాన్ని ఆమెతో షేర్ చేసుకుంటూ.. తనను హాప్పీగా ఉంచాలి. చాలా మంది ప్రెగ్నెంట్‌గా ఉన్నప్పుడు అనారోగ్య సమస్యల బారిన పడుతుంటారు. కొందరికి ఫుడ్ తినాలనిపించదు. కాళ్ల వాపులు లాంటి సమస్యలు ఎదురవుతాయి. అయితే ఆ సమయంలో భర్త పక్కనే ఉండి మసాజ్ చేయడం, ఇష్టమైన ఫుడ్ వండిపెట్టడం. సమయానికి మంచి మంచి ఫ్రూట్స్ అందించడం లాంటిది చేయాలంట. గర్భంతో ఉన్న సమయంలో ఆ మహిళ ఎక్కువగా ఇంట్లోనే గడుపుతుంది. దీంతో అది ఆమెకు ఇబ్బందికర వాతావరణాన్ని సృష్టించవచ్చు. అందువలన ఏదైనా మంచి ప్రదేశానికి తీసుకెళ్లడం చేయాలి. పచ్చటి గాలి, ప్రకృతి లాంటి దగ్గరకు తీసుకెళ్లడం ద్వారా ఆమె మైండ్ రిలీఫ్ అవుద్దీ. అలాగే మీరు మీ బిడ్డతో మాట్లాడటం, బేబీ బంప్‌పై చేయి పెట్టి తన కదలికలు గమనిస్తూ ఉండటం కూడా చేయాలంట. దీని ద్వారా బాండింగ్ పెరుగుతుంది. ఎలాంటి టిప్స్ పాటిస్తే నార్మల్ డెలవరీ అవుద్ది? ఎన్నో నెల నుంచి నార్మల్ డెలవరీ కోసం చిట్కాలు పాటించాలి. ఎలాంటి ఫుడ్ తీసుకోవాలి. ఇలా చాలా రకాలుగా వారికి వారే ప్రశ్నలు వేసుకుంటారు.





### ఈ హీరోయిన్ భరత నాట్యం డ్యాన్సర్ అని మీకు తెలుసా..?

# 'భజే వాయువేగం' ప్రమోషన్స్‌లో..




దాదాపు పదేళ్ల పైగా సినీ పరిశ్రమలో ఉండి క్యారెక్టర్ ఆర్టిస్ట్ నుంచి హీరోయిన్ గా ఎదిగిన ఐశ్వర్య మీనన్ ఇప్పుడు వరుసగా సినిమాలు చేస్తుంది. తెలుగులో స్పై సినిమాలో స్టైలిష్ యాక్షన్ తో అదరగొట్టిన ఐశ్వర్య మీనన్ ఇప్పుడు కార్తికేయ సరసన 'భజే వాయువేగం' సినిమాలో కనిపించనుంది. యూవీ కాన్సెప్ట్స్ బ్యానర్ పై ప్రశాంత్ రెడ్డి దర్శకత్వంలో తెరకెక్కిన భజే వాయువేగం సినిమా మే 31న రాబోతుంది. ఈ క్రమంలో ఐశ్వర్య మీనన్ మీడియాతో ముచ్చటిస్తూ పలు ఆసక్తికర విషయాలు తెలిపింది. ఐశ్వర్య మీనన్ 'భజే వాయువేగం' సినిమా గురించి మాట్లాడుతూ.. ఈ సినిమాలో ఇందు అనే బ్యూటీషియన్ పాత్ర చేశాను. కథ అంతా హీరో పర్స్పెక్షన్ లోనే వెళ్లినా నేను కీలక పాత్రగా ఉంటాను. ఈ సినిమా స్పై కంటే ముందు ఒప్పుకున్నాను. ఈ సినిమా డైరెక్టర్ తెలుగులో నన్ను పరిచయం చేయాలి అనుకున్నాడు. ఫోన్ లో స్క్రిప్ట్ చెప్పాడు. డైరెక్టర్ చాలా బాగా కథ నేరేట్ చేశాడు. షూట్ లో మాత్రం కొంచెం స్ట్రిక్ట్ గా ఉంటాడు. ఈ సినిమాలో ట్రెడిషనల్ గా కనిపిస్తాను. నాకు చీరలో చాలా కంఫర్ట్ గా ఉంటాను. రియల్ లైఫ్ లో కూడా ట్రెడిషనల్ దుస్తులు ఎక్కువ వాడతాను. స్పైలో యాక్షన్స్ చేశాను. కానీ ఇందులో ఆ క్యారెక్టర్ కి వ్యతిరేకంగా ఉంటుంది. యాక్షన్ తో పాటు ఎమోషన్, లవ్, రొమాన్స్ కూడా ఈ సినిమాలో ఉంది. ట్విస్ట్ లు చాలా ఉన్నాయి. ఈ సినిమాలో నా క్యారెక్టర్ కి నేను డబ్బింగ్ చెప్పలేదు. నా ప్రతి సినిమా హిట్ అవ్వాలని కోరుకుంటాను, ఫలితం ఆడియన్స్ చేతుల్లో ఉంటుంది అని తెలిపింది. కార్తికేయ గురించి, తన గురించి మాట్లాడుతూ.. కార్తికేయ ఆర్ఎక్స్ 100 సినిమా చూశాను. అతనితో సినిమా చేయడం సంతోషంగా ఉంది. అతను అందరితో ఫ్రెండ్లీగా ఉంటాడు. మంచి డ్యాన్సర్ కూడా. నేను భరతనాట్యం డ్యాన్సర్ ని. చిన్నప్పుడు స్టేజీలపై, స్కూల్స్, కాలేజీలలో చాలా పర్ఫార్మెన్స్ లు ఇచ్చాను. సినిమాల్లో కూడా మంచి డ్యాన్స్ సాంగ్ చేయాలని ఉంది. కానీ ఇప్పటివరకు డ్యాన్స్ చేసే సాంగ్స్ నాకు రాలేదు. ఫ్యూచర్ లో వస్తాయేమో చూడాలి. పర్ఫార్మెన్స్ ఓరియెంటెడ్ క్యారెక్టర్స్ తో పాటు కమర్షియల్ సినిమాలు కూడా చేయాలని ఉంది అని చెప్పింది. తన నెక్స్ట్ సినిమాల గురించి మాట్లాడుతూ.. స్పై సినిమా తర్వాత తెలుగులో ఆఫర్స్ వచ్చాయి. కానీ జాగ్రత్తగా సెలెక్ట్ చేసుకుంటున్నాను. తెలుగుతో పాటు తమిళం, మలయాళంలో సినిమాలు చేస్తున్నా. తెలుగు ఇండస్ట్రీ నాకు నచ్చింది. ఇక్కడే ఎక్కువ సినిమాలు చేయాలి అనుకుంటున్నాను. తెలుగులో ఓ సినిమా ఓకే చేశాను. త్వరలో దాని ప్రకటన వస్తుంది. ఇంకో రెండు సినిమాలు డిస్కషన్స్ జరుగుతున్నాయి. తమిళ్ లో ఓ సినిమా చేస్తున్నాను అని తెలిపింది. ఇక తన కెరీర్ గురించి చెప్తూ.. తమిళనాడులో ఈరోడ్ అనే ఓ చిన్న సిటీ నుంచి, మిడిల్ క్లాస్ ఫ్యామిలీ నుంచి వచ్చాను. మా ఇంట్లో ఎవరికీ సినిమా బ్యాక్ గ్రౌండ్ లేదు. ఇంజనీరింగ్ చేశాను. స్కూల్ నుంచే నేను చదువుతో పాటు యాడ్స్ లో నటించడం, కల్చరల్ యాక్టివిటీస్ లో పార్టిసిపేట్ చేయడంతో పేరొచ్చింది. దాంతో ఇంజినీరింగ్ అయ్యాక యాక్టింగ్ మీదే ఫోకస్ చేశాను. పదేళ్ల కెరీర్ ని నేను స్టెప్ బై స్టెప్ నిర్మించుకున్నాను. అభిమానుల్ని సంపాదించుకోవడం, ప్రేక్షకుల ఆదరణ పొందటం సంతోషంగా ఉంది అని చెప్పింది.

# షూటింగ్ సమయంలో ఎండలకు కొంతమందికి వడదెబ్బ తగిలింది



విశ్వక్ సేన్, నేహాశెట్టి జంటగా అంజలి ముఖ్య పాత్రలో సితార ఎంటర్టైన్మెంట్స్ నిర్మాణంలో కృష్ణ చైతన్య దర్శకత్వంలో తెరకెక్కిన సినిమా 'గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి'. పలు మార్లు వాయిదా పడ్డ గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి సినిమా మే 31న గ్రాండ్ గా రిలీజ్ కాబోతుంది. ప్రస్తుతం మూవీ యూనిట్ ప్రమోషన్స్ లో బిజీగా ఉన్నారు. ఈ సందర్భంగా నేహాశెట్టి మీడియాతో మాట్లాడుతూ సినిమా గురించి, తన పాత్ర గురించి పలు ఆసక్తికర విషయాలు తెలిపింది. నేహాశెట్టి మాట్లాడుతూ.. ఈ సినిమాలో బుజ్జి అనే పాత్రలో కనిపిస్తాను. 90లలో జరిగిన కథ. ఓ బాగా డబ్బున్న ఇంట్లో పుట్టిన అమ్మాయి పాత్ర. చాలా ఎమోషన్స్ ఉన్నాయి ఈ పాత్రలో. ఈ పాత్ర కోసం డైరెక్టర్ గారు శోభన గారి సినిమాలు చూపించారు. చీరకట్టు, జుట్టు, కాటుక.. ఇలా అన్నిటి మీద ఫోకస్ చేశాను. కళ్ళతోనే హావభావాలు చూపించాను. ఈ పాత్ర కోసం కొంచెం కష్టపడ్డాను. నాకు తెలుగు వచ్చినా గోదావరి యాస కష్టంగా ఉండటంతో డబ్బింగ్ నేను చెప్పలేదు అని తెలిపింది. అలాగే.. విశ్వక్ మంచి ఫ్రెండ్ అయ్యాడు. అంజలికి నాకు కాంబినేషన్ ఎక్కువ సీన్స్ లేవు. ఆమె రియల్ లైఫ్ లో చాలా సరదాగా ఉంటారు. నేను సెట్ లో సైలెంట్ గా కూర్చుంటే ఆమె మాత్రం అందర్నీ పలకరిస్తూ నవ్వుతూ ఉంటుంది. టేక్ కి వెళ్ళగానే సీన్ కి తగ్గట్టు మారిపోతారు. నా కంటే సీనియర్ కాబట్టి నటనలో తన దగ్గర నుంచి మెళకువలు నేర్చుకున్నాను అని తెలిపింది. ఇక సినిమా షూటింగ్ గురించి చెప్తూ.. సమ్మర్ నుంచి సమ్మర్ వరకు ఒక ఏడాది పాటు షూట్ చేసాం. ఎండ వల్ల ఇబ్బంది పడ్డ వాళ్ళు ఉన్నారు. ఓ సారి రాజమండ్రిలో షూట్ చేస్తున్నప్పుడు నేను లేను కానీ కొంతమందికి ఎండల వల్ల వడదెబ్బ కూడా తగిలింది. షూటింగ్ లో మంచి మెమొరీస్ కూడా ఉన్నాయి. అక్కడి ప్రజలు మంచి మంచి ఫుడ్ తెచ్చి ఇచ్చేవాళ్ళు. మమ్మల్ని బాగా చూసుకున్నారు అని తెలిపింది. ఇప్పటికి అందరూ డీజే టిల్లు రాధికా అని పిలవడంపై స్పందిస్తూ.. మన పాత్ర పేరుతో పిలిస్తే మంచిదే. షారుఖ్ ని బాద్‌షా అన్నట్టు నన్ను రాధికా అంటున్నారు. ఆ పాత్ర అందరికి బాగా కనెక్ట్ అయింది. అందుకే వాళ్ళు అభిమానంతో అలా పిలుస్తారు అని తెలిపింది. ఇక సితారలో వరుసగా సినిమాలు చేస్తున్నాను, ఇందులో ఇంకా సినిమా ఛాన్సులు రావాలి. త్వరలో బెల్లంకొండ శ్రీనివాస్ తో ఓ సినిమా చేస్తున్నాను అని తెలిపింది.

# హిండెన్‌బర్గ్ దెబ్బ నుంచి కోలుకున్న అదానీ ఎంటర్‌ప్రైజెస్...!



అదానీ గ్రూప్‌పై అమెరికా షార్ట్ సెల్లర్ హిండెన్‌బర్గ్ 2022 జనవరిలో విడుదల చేసిన నివేదిక దేశంలో పెద్ద దుమారమే లేపింది. అదానీ గ్రూప్‌పై చేసిన ఆరోపణలతో ఆ గ్రూప్ లిస్టెడ్ కంపెనీల షేర్లన్నీ కుప్పకూలాయి.ఒక దశలో అదానీ ఎంటర్‌ప్రైజెస్ షేరు 4వేల మార్క్‌ను కూడా అదిగమించింది. హిండెన్‌బర్గ్ నివేదిక తరువాత 52 వారాల కనిష్టానికి పడిపోయింది.ఈ నివేదిక తరువాత అదానీ గ్రూప్ అనేక నివారణ చర్యలు తీసుకుంది. దీంతో అదానీ గ్రూప్ కంపెనీల షేర్లన్నీ క్రమంగా కోలుకుంటూ వస్తున్నాయి. శుక్రవారంనాడు అదానీ ఎంటర్‌ప్రైజెస్ షేరు రాణించడంతో ఇంట్రాడేలో రూ.3,449 వద్ద హిండెన్‌బర్గ్ నివేదికకు మూర్వం ఉన్న స్థితిని అందుకుంది.అదానీ గ్రూప్ పై హిండెన్‌బర్గ్ 2022 జనవరిలో వెల్లడించిన నివేదికలో అదానీ గ్రూప్ కంపెనీలు చాలా సంవత్సరాలుగా స్టాక్ అవకతవకలకు పాల్పడుతున్నాయని, అకౌంటింగ్ మోసాలకు పాల్పడుతున్నట్లు ఆరోపించింది. షెల్ కంపెనీలు పెట్టి మనీలాండరింగ్‌కు వన్నుల ఎగవేతకు పాల్పడుతున్నట్లు పేర్కొంది. ఈ ఆరోపణలు స్టాక్ మార్కెట్లపైనా ప్రభావం చూపించాయి. రాజకీయంగా పెద్ద దుమారమే చెలరేగింది. 20వేల కోట్ల ఫాలోఆన్ ఐపీఓను అదానీ ఎంటర్‌ప్రైజెన్ వాయిదా వేసుకుంది. గత సంవత్సరం ఫిబ్రవరి3న అదానీ ఎంటర్‌ప్రైజెస్ షేరు ధర 1,07.45 వద్ద కనిష్టానికి చేరింది. అదానీ గ్రూప్‌పై హిండెన్‌బర్గ్ ఆరోపణల తరువాత ఈ కేసు సుప్రీం కోర్టుకు చేరింది. కోర్టు దీనిపై నిపుణుల కమిటీ నియమించింది. సెబీని దర్యాప్తు చేయాలని ఆదేశించింది. మరో రెండు అంశాలపై విచారణ పూర్తి కావాల్సి ఉందని పేర్కొంది. తీవ్రంగా నష్టపోయిన అదానీ గ్రూప్ కంపెనీల షేర్లు వేగంగా కోలుకున్నాయి. అమెరికా బ్రోకరేజీ సంస్థల మద్దతు, జీక్యూజీ భారీ పెట్టుబడి పెట్టడంతో అదానీ ఎంటర్‌ప్రైజెస్ కోలుకుంది. ఆర్గనైజ్డ్ క్రైమ్ అండ్ కరెప్షన్ రిపోర్టింగ్ ప్రాజెక్ట్, అమెరికాకు చెందిన ఒక ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంకింగ్ సంస్థ అదానీ గ్రూప్‌పై ఆరోపణలు చేసినప్పటికీ అవి పెద్దగా ప్రభావం చూపించలేకపోయాయి. బీఎస్‌ఈ ఇండెక్స్‌లో విప్రో స్థానంలో అదానీ ఎంటర్‌ప్రైజెస్ చేరవచ్చన్న వార్తలు రావడంతో గురు, శుక్రవారాల్లో ఈ షేరు మరింత బలపడింది. 16 నెలలుగా చూస్తే ఈ షేరు మూడు రెట్లు పెరిగింది. అదానీ లిస్టెడ్ కంపెనీల షేర్లు అన్నీ కూడా హిండెన్‌బర్గ్ దెబ్బ నుంచి దాదాపు కోలుకున్నాయి. గడిచిన నెలలోరోజుల్లోనే అదానీ ఎంటర్‌ప్రైజెస్ షేరు ధర 12 శాతం పెరిగింది. శుక్రవారం నాటికి అదానీ ఎంటర్‌ప్రైజెస్ మార్కెట్ విలువ 3,92,473.89 కోట్లుగా ఉంది.

# నిస్సాన్ కార్ల ప్రియులకు శుభవార్త..!




భారతదేశంలో కార్లను వినియోగించే వారి సంఖ్య రోజురోజుకూ పెరుగుతుంది. ఈ నేపథ్యంలో అన్ని కంపెనీలు సరికొత్త కార్లను ఎప్పటికప్పుడు రిలీజ్ చేస్తున్నాయి. తాజాగా ప్రముఖ కార్ల తయారీ సంస్థ నిస్సాన్ గత సంవత్సరం విడుదల చేసిన మెగ్నైట్ జిజా ఎడిషన్ విజయవంతమైన తర్వాత ప్రస్తుతం జిజా సీవీటీ వేరియంట్‌ను లాంచ్ చేసింది. ఈ ఎస్‌యూవీ లాంచ్ చేస్తూ కంపెనీ మాగ్నైట్ గెజా ఎడిషన్ 'జపనీస్ థియేటర్, దాని వ్యక్తీకరణ మ్యూజికల్ థీమ్స్' నుండి ప్రేరణ పొందిందని పేర్కొంది. ఈ నేపథ్యంలో మెగ్నైజీ జిజా సీవీటీ గురించి వివరాలను తెలుసుకుందాం.మెగ్నైట్ జిజా ఎడిషన్‌కు సంబంధించిన ఒక సంవత్సరం వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని కంపెనీ మెగ్నైట్ జిజా సీవీటీ ఎడిషన్‌ను రూ. 8.94 లక్షల (ఎక్స్-షోరూమ్) నుండి ప్రారంభించింది ఈ వేరియంట్ సాధారణంగా మాగ్నైట్ మ్యూజిక్ ఎడిషన్‌గా పేర్కొంటున్నారు. అలాగే ఈ కంపెనీ ఈ ఎస్‌యూవీ పెద్ద ఇన్ఫోటైన్మెంట్ సిస్టమ్‌తో పాటు ప్రీమియం సౌండ్ సిస్టమ్‌తో కూడిన మ్యూజిక్ ప్యాకేజీతో అమర్చింది. ఈ లాంచ్ గురించి నిస్సాన్ మోటార్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ సౌరభ్ వత్స మాట్లాడుతూ గత సంవత్సరం జిజా స్పెషల్ ఎడిషన్‌కు సంబంధించిన అద్భుతమైన విజయాన్ని అనుసరించి మాగ్నైట్‌కు సంబంధించిన సరికొత్త వేరియంట్‌ను పరిచయం చేస్తున్నందుకు సంతోషిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రీమియం ఫీచర్లను అందించడానికి మార్కెట్లోని కస్టమర్ ఫీడ్‌బ్యాక్ ఆధారంగా ఈ కారును లాంచ్ చేశామని వివరించారు. మెగ్నైట్ జీజా సీవీటీ 1.0 ఎల్ టర్బో పెట్రోల్ ఇంజన్ ఎంపికతో మాత్రమే అందిస్తున్నారు. ఇది 98.63 బీహెచ్‌పీ, 160 ఎన్‌ఎం టార్క్‌ను విడుదల చేస్తుంది. ఈ ప్రత్యేక ఎడిషన్ కారులో గెజా బ్యాడ్జింగ్, లేత గోధుమరంగు సీటు అప్హోల్స్టరీ, యాంబియంట్ లైటింగ్, జేబీఎల్ సౌండ్ సిస్టమ్, మార్గదర్శకాలతో వెనుక కెమెరా, వైర్లెస్ యాపిల్ కార్ ప్లే, ఆండ్రాయిడ్ ఆటో, 9 అంగుళాల టచ్ స్క్రీన్ ఇన్ఫోటైన్మెంట్ సిస్టమ్‌తో వస్తుంది. మెగ్నైట్ జీజా సీవీటీ స్పెషల్ ఎడిషన్ అనేది మార్కెట్లో ఏ ఇతర ఉత్పత్తి ఆఫర్ చేయని ఫీచర్లతో ఇంత పోటీ ధరలో లభించే ఏకైక సీవీటీ టర్బోగా నిలుస్తుంది.

# ఏఐ ముప్పుపై మస్క్




ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ముప్పుపై టెస్లా సీఈవో ఎలోన్ మస్క్ ఆసక్తిర వ్యాఖ్యలు చేశారు. ఏఐ కారణంగా ఉద్యోగం ఓ వ్యాపకంగా మారుతుందన్నారు. ఆ సంక్షోభం నుంచి బయట పడాలంటే అధిక మొత్తంలో డబ్బు ఉండాల్సిందేనని తెలిపారు.రోజురోజుకు కొత్త పుంతలు తొక్కతున్న ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ రంగంపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఉన్న ఉద్యోగాలు ఊడిపోతున్నాయని కొందరు అంటుంటే.. ఏఐని సమర్థిస్తూ కొత్త ఉద్యోగాలు పుట్టుకొస్తాయని అంటున్నారు. ఎవరి అభిప్రాయం ఎలా ఉన్నా.. ప్రపంచం మెచ్చిన వ్యాపార దిగ్గజాలు మాత్రం కృత్రిమ మేధ వినియోగం వల్లే తలెత్తే ముప్పు గురించి ముందే హెచ్చరిస్తున్నారు. ఈ తరుణంలో పారిస్‌లో జరిగిన వివా స్టార్టప్, టెక్ ఈవెంట్‌లో మస్క్ రిమోట్‌గా మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బహుశా మనెవ్వరి ఉద్యోగాలు ఉండకపోవచ్చు. ఉద్యోగం ఓ వ్యాపకంలా మారుతుంది. మీకు కావాల్సిన ఉత్పత్తుల్ని, సేవల్ని రోబోట్‌లు అందిస్తాయి. ఈ అనిశ్చితి నుంచి బయటపడాలంటే ఖచ్చితంగా డబ్బులు ఉండాలని అన్నారు.గత కొన్ని సంవత్సరాలుగా ఏఐ సామర్థ్యాలు వేగంగా అభివృద్ధి చెందాయని, రెగ్యులేటర్‌లు, కంపెనీలు, వినియోగదారులు సాంకేతికతను బాధ్యతాయుతంగా ఎలా ఉపయోగించుకోవాలో ఇప్పటికీ తెలుసుకుంటున్నారని ఆయన హైలైట్ చేశారు. ఉద్యోగాలు లేని భవిష్యత్తులో ప్రజలు మానసికంగా సంతృప్తి చెందుతారన్న మస్క్ కంప్యూటర్, రోబోట్‌లు మీ కంటే మెరుగ్గా ప్రతిదీ చేయగలిగితే మీ జీవితానికి అర్థం ఉందా? అని ప్రశ్నించారు.

# తక్కువ ధరకే అమ్మేశాను....!



దశాబ్దం క్రితం భారత్‌లో వ్యాపారం చేయడం కష్టంగా ఉండేది. ఇప్పుడు పరిస్థితి వేరు. ఈ రోజు మీ వ్యాపారంపై ఎవరూ ఒత్తిడి చేయరు. అయితే ఎయిర్‌సెల్ వ్యవస్థాపకుడు చిన్నకన్నన్ శివశంకరన్ యూపీఏ హయాంలోని రోజులను గుర్తు చేసుకుంటూ..ఆ రోజులు వేరేలా ఉన్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. తన ఎయిర్‌సెల్ కంపెనీని (ఎయిర్‌సెల్) అతి తక్కువ డబ్బుకు బలవంతంగా అమ్మేశారని వాపోయాడు. ఎయిర్‌సెల్ భారతదేశంలోని ప్రముఖ టెలికమ్యూనికేషన్ సర్వీస్ ప్రొవైడర్‌లలో ఒకటి. ఎయిర్‌సెల్ 2006లో మాక్సిస్ బెర్హాద్‌కు విక్రయించబడింది. ఎయిర్‌సెల్ వ్యవస్థాపకుడు సి శివశంకరన్ కంపెనీని చిన్న మొత్తానికి విక్రయించడాన్ని అప్పటి రాజకీయ నాయకులు తప్పుబట్టారు. 2006లో సింహళ తమిళ, మలేషియా పౌరుడు ఆనంద్ కృష్ణన్‌కు చెందిన మ్యాక్సిస్ బెర్హాద్ కంపెనీ ఎయిర్‌సెల్ వాటాను కొనుగోలు చేసింది. 74 శాతం వాటా కొనుగోలు చేశారు. ఈ డీల్ లో శివశంకరన్ కు రూ.3,400 కోట్లు మాత్రమే దక్కాయి. కంపెనీని తక్కువ ధరకు విక్రయించేందుకు రాజకీయ నాయకులు కుట్ర పన్నారు. నేను కంపెనీని ఏటీ అండ్ టీకి అమ్మి ఉంటే నాకు ఎనిమిది బిలియన్ డాలర్లు వచ్చేవని చిన్నకన్నన్ శివశంకర్ ఆరోపిస్తున్నారు. అప్పట్లో డాలర్ విలువ రూ.43గా ఉన్న విషయాన్ని పరిగణనలోకి తీసుకుంటే ఆ డీల్ ద్వారా కనీసం రూ.35 వేల నుంచి రూ. కేవలం రూ.3,400లకే కంపెనీని విక్రయించడంపై విచారం వ్యక్తం చేశారు. అంటే శాతం. 10 ధరకు కంపెనీని విక్రయించాల్సి ఉంది. అప్పట్లో యూపీఏ ప్రభుత్వ హయాంలో వృద్ధి చెందింది. 'నేటి భారతదేశం అప్పటిలా లేదు. ఈ రోజు మిమ్మల్ని ఎవరూ ఒత్తిడి చేయరు.


# చైనాను భారత్ ఎలా అధిగమిస్తుంది....?



చైనా ఇప్పుడు అమెరికాలాగే ప్రపంచ అగ్రరాజ్యంగా మారింది. ప్రపంచంలోని ప్రముఖ పవర్‌హౌస్‌లలో ఒకటి. భారత్ ఇప్పుడు పోటీలో పాల్గొనేందుకు ఉవ్విళ్లూరుతోంది. చైనా జీడీపీ భారత్ కంటే రెండున్నర రెట్లు ఎక్కువ. సైన్స్, టెక్నాలజీ, పరిశోధన ముందంజలో ఉన్నాయి. అమెరికా కూడా చైనాను గట్టి పోటీదారుగా చూస్తోంది. భారత్ చైనాను అధిగమించగలదా అన్నది ప్రశ్న. ఇన్ఫోసిస్ చైర్మన్ ఎన్ఆర్ నారాయణమూర్తి అభిప్రాయం ప్రకారం.. చైనా ఆర్థిక వ్యవస్థను అధిగమించే సత్తా భారత్‌కు ఉంది. ఎకనామిక్ టైమ్స్ వార్తాపత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో, పారిశ్రామిక రంగంలో చైనాను అధిగమించడానికి వీలు కల్పించే కొన్ని అంశాలను ఆయన వెల్లడించారు. పారిశ్రామిక రంగంలో భారత్ చైనాను ఓడించగలదని పేర్కొంటూ, ఇన్ఫోసిస్ సహ వ్యవస్థాపకుడు ఈ కింది అంశాలను పేర్కొన్నాడు.

పారిశ్రామికవేత్తలకు అనుకూలమైన వ్యాపార వాతావరణం కల్పించాలి. ప్రజలకు ఆదాయం పెరగాలి. ప్రతి సంవత్సరం లక్షలాది ఉద్యోగాలు సృష్టించాలి. మానవ వనరుల ఉత్పాదకతను పెంచడానికి జెనరిక్ AI తగినంతగా ఉపయోగించబడాలి'పారిశ్రామికవేత్తలు, పారిశ్రామికవేత్తలకు అవాంతరాలు లేని వాతావరణాన్ని అందించాలి.

# పదేళ్లలో రూ.8లక్షల కోట్లకు యూజ్డ్ కార్ల మార్కెట్




వినియోగించిన కార్ల (యూజ్డ్ కార్ల)కు ఫైనాన్సింగ్‌లో తమ సంస్థకు ప్రస్తుతం ఐదు శాతం మార్కెట్ వాటా ఉందని కార్స్ 24 ఫౌండర్ గజేంద్ర జంగిడ్ తెలిపారు. కార్స్24 ఫైనాన్సియల్ సర్వీసెస్ ప్రయివేటు లిమిటెడ్ (సిఎఫ్ఎస్‌పిఎల్) వచ్చే ఐదేళ్లలో రుణాల జారీలో రెట్టింపు వాటా సాధించాలని లక్ష్యంగా పెట్టుకుందన్నారు. శుక్రవారం హైదరాబాద్‌లో గజేంద్ర మీడియాతో మాట్లాడుతూ.. 2034 నాటికి దేశంలో యూజ్డ్ కార్ల అమ్మకాల మార్కెట్ రూ.8.3 లక్షల కోట్లకు చేరొచ్చని అంచనా వేశారు. ప్రస్తుతం ఇది రూ.2.07 లక్షల కోట్లు (25 బిలియన్ డాలర్లు)గా ఉందన్నారు. ఈ రంగంలో విస్తృత అవకాశాలు ఉన్నాయని తెలిపారు. హైదరాబాద్‌లో 69 శాతం యూజ్డ్ కార్లను ఫైనాన్స్ పద్దతిలోనే కొనుగోలు చేస్తున్నారన్నారు. ఈ ఒక్క నగరంలోనే రూ.497 కోట్లకు మించి రుణాలను పంపిణీ చేశామన్నారు. రుణాల జారీలో ప్రతీ ఏడాది సగటున 30 శాతం వృద్ధిని సాధిస్తున్నామన్నారు. ఐ10, ఐ20, బలెనో మోడళ్లకు ఎక్కువ డిమాండ్ ఉందన్నారు. పట్టణ ప్రాంతాల్లో ఆదాయాలు పెరగడంతో కార్ల కొనుగోళ్లకు ఆసక్తి చూపుతున్నారన్నారు. తెలంగాణలో ప్రతీ నెల 1000 కార్లపైగా అమ్మకాలు చేస్తున్నామన్నారు.

# పర్సనలైజ్డ్ మెడిసిన్‌కు డిమాండ్



పర్సనలైజ్డ్ మెడిసిన్ (వ్యక్తిగతీకరించిన ఔషధం)లకు డిమాండ్ పెరుగుతుందని డాక్టర్ రెడ్డీస్ లాబరేటరీ ఎపిఐ అండ్ సర్వీసెస్ సీఈఓ దీపక్ సప్రా అన్నారు. హైదరాబాద్‌లో జరిగిన డిఎక్స్ఐఎం 2024 సమ్మిట్‌లో ఆయన మాట్లాడుతూ.. వచ్చే ఐదేళ్లలో ప్రపంచ వ్యాప్తంగా 15 నుండి 20 కొత్త పర్సనలైజ్డ్ మందులు రావొచ్చన్నారు. ఈ విషయంలో భారత్ కూడా అత్యంత అభివద్ధి చెందిన దేశాలతో సమానంగా పురోగమిస్తోందన్నారు. కొత్త ఔషధ ఆవిష్కరణకు 10 నుండి 15 సంవత్సరాలు అవసరం ఉంటుందన్నారు. ఇందుకోసం వేల కోట్ల రూపాయలు వ్యయం చేయాల్సి ఉంటుందన్నారు. టెక్నాలజీతో ఆధారితమైన ఇన్నోవేషన్ సహకారం వల్ల డ్రగ్స్‌ని వేగంగా, తక్కువ ఖర్చుతో కనుగొనడానికి అవకాశాలు మెరుగుపడ్డాయన్నారు. భారత కంపెనీలు తమ లాభాల్లోంచి కేవలం 0.8 శాతం మాత్రమే ఆర్అండ్‌డి కోసం ఖర్చు చేస్తున్నాయని.. అదే దక్షిణ కొరియాలో 5.2 శాతం వ్యయం చేస్తున్నాయన్నారు. ఈ విషయంలో భారత్ కూడా అత్యంత అభివద్ధి చెందిన దేశాలతో సమానంగా పురోగమిస్తోందన్నారు. కొత్త ఔషధ ఆవిష్కరణకు 10 నుండి 15 సంవత్సరాలు అవసరం ఉంటుందన్నారు. ఇందుకోసం వేల కోట్ల రూపాయలు వ్యయం చేయాల్సి ఉంటుందన్నారు. టెక్నాలజీతో ఆధారితమైన ఇన్నోవేషన్ సహకారం వల్ల డ్రగ్స్‌ని వేగంగా, తక్కువ ఖర్చుతో కనుగొనడానికి అవకాశాలు మెరుగుపడ్డాయన్నారు.

# నిందితుడి బ్లడ్ టెస్ట్ రిపోర్ట్‌నే మార్చేసిన ఫోరెన్సిక్ వైద్యులు





పుణెలో టీనేజర్ పోర్ష్‌కారు ర్యాష్ డ్రైవింగ్ కారణంగా ఇద్దరు టెకీలు మృతి చెందిన కేసులో అనుకోని ట్విస్ట్‌ను దర్యాప్తు అధికారులు గుర్తించారు. ప్రధాన నిందితుడైన మైనర్ రక్త నమూనా పరీక్ష నివేదికను దర్యాప్తు అధికారులు గుర్తించారు. ప్రధాన నిందితుడైన మైనర్ రక్త నమూనా పరీక్ష నివేదికను ఇద్దరు వైద్యులు మార్చేసినట్టు గుర్తించారు. తాజాగా వారిపై చర్యలు మొదలు పెట్టారు. సాసూన్ ఆస్పత్రికి చెందిన డాక్టర్ అజేయ్ తావ్‌రే, డాక్టర్ శ్రీహరి హోర్నూర్‌ను పుణె క్రైం బ్రాంచి పోలీస్‌లు అరెస్ట్ చేశారు. పుణె లోని ప్రభుత్వ ఆస్పత్రిలో తావ్‌రే ఫోరెన్సిక్ విభాగానికి అధిపతిగా పనిచేస్తున్నారు. ప్రమాదం జరిగిన మొదట్లో అబ్జర్వేషన్ హోమ్‌లో ఉన్న నిందితుడు (మైనర్) రక్త నమూనాల్లో ఎటువంటి ఆల్కహాల్ ఆనవాళ్లు లేవని నివేదిక ఇచ్చారు. కానీ పోలీస్‌లు అనుమానంతో సీసీటీవీ దృశ్యాలను పరిశీలించగా, నిందితుడు మిత్రులతో కలిసి మద్యం తాగినట్టు ధ్రువీకరించుకొన్నారు. దీంతో డాక్టర్లను అదుపు లోకి తీసుకున్నారు. రక్త పరీక్షల సమయంలో మైనర్ నమూనాలను పారేసి, మరో వ్యక్తి నమూనాలను వీరు అక్కడ పెట్టినట్టు అనుమానిస్తున్నారు. ఇప్పటికే ఈ కేసు దేశ వ్యాప్తంగా సంచలనం సృష్టించడంతో పుణె పోలీస్‌లు కూడా తీవ్రంగా పరిగణించారు. దర్యాప్తు సమయంలో నగర కమిషనర్ అమితేష్ కుమార్ మాట్లాడుతూ “ ఇదేదో మద్యం మత్తులో చేసిన యాక్సిడెంట్ కేసు కాదు. నిందితుడైన మైనర్‌కు తాను పార్టీ చేసుకొంటూ ఆల్కహాలు తాగిన విషయం తెలుసు. అలాంటి పరిస్థితుల్లో కారు నడిపితే రోడ్డుపై వారి ప్రాణాలకు ప్రమాదమన్న విషయంపై అతడికి పూర్తి అవగాహన కూడా ఉంది ” అని పేర్కొన్నారు. గత ఆదివారం చోటు చేసుకున్న ఈ ప్రమాదంలో ద్విచక్ర వాహనంపై వెళ్తున్న ఇద్దరు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. అనంతరం బాలుడికి జువైనల్ కోర్టు కొన్ని షరతులతో బెయిల్ మంజూరు చేయడంపై విమర్శలు రావడంతో జువెనైల్ బోర్టు తీర్పును సవరించింది. బాలుడ్ని అబ్జర్వేషన్ హోమ్‌కు పంపించింది. నిందితుడి తండ్రి, రెండు బార్‌ల సిబ్బందిని పోలీస్‌లు అరెస్ట్ చేశారు. కొందరు పోలీస్‌లను ప్రభావితం చేసినట్టు ఆరోపణలు రావడంతో ఇద్దరు అధికారులపై వేటు వేశారు. ఇప్పుడు తాజాగా ఫోరెన్సిక్ పరీక్షలు చేసే వైద్యులు కూడా రక్త నమూనాలను తారుమారు చేయడానికి యత్నించినట్టు తేలడం ఆందోళనకరంగా మారింది.

### యూపిలో ఈవిఎంలతో...

# పట్టుబడిన మినీ ట్రక్



జౌన్ పూర్: ఉత్తర్ ప్రదేశ్ లోని జౌన్ పూర్ లో ఈవిఎంల లోడుతో ఉన్న మినీ ట్రక్ ను సమాజ్ వాదీ పార్టీ(ఎస్ పి) కార్యకర్తలు స్ట్రాంగ్ రూమ్ వద్ద పట్టుకున్నారు. స్ట్రాంగ్ రూమ్ ల నుంచి ఈవిఎంలను తరలించడంలో భారతీయ జనతా పార్టీ (బిజెపి) హస్తం ఉందని వారు ఆరోపిస్తున్నారు. మినీ ట్రక్ లలో ఈవిఎంలు లోడ్ అయి ఉన్న వీడియో క్లిప్ లు ఇంటర్నెట్ లో కనిపించాక, జౌన్ పూర్ జిల్లా మెజి స్ట్రేట్(డిఎం) అవి రిజర్వ్ ఈవిఎంలని, పొరపాటున స్ట్రాంగ్ రూమ్ వెలుపల ఉ ంచినవన్నారు. ఆ వాదనకు ఆధారంగా అధికారులు ఎలాంటి డాక్యుమెంటరీ ప్రూఫ్ కూడా అధికారులు ఇవ్వడం లేదని సమాజ్ వాదీ కార్యకర్తలు వాదిస్తున్నారు. ఉత్తర్ ప్రదేశ్ లో మే 25న ఆరో దశ ఎన్నికలు ముగిశాక ఈ ఘటన తెరపైకి వచ్చింది. సమాజ్ వాదీ కార్యకర్తలు ఈవిఎంలతో ఉన్న మినీ ట్రక్ గుర్తించాక హెచ్చరికలు చేశారు. వారు వాహనాన్ని మధ్యలోనే అడ్డుకుని వాదులాటకు దిగారు. అధికారులు వివరణ ఇవ్వాలని పట్టుబట్టారు. దాంతో జిల్లా మెజిస్ట్రేట్ ఉరుకుల పరుగులపై ఘటనా స్థలికి చేరుకుని వారికి సర్ది చెప్పే ప్రయత్నం చేశారు. అవి ఉపయోగించిన ఈవిఎంలు కావని, వాటిని మామూలుగానే వేరే చోటికి తరలిస్తున్నట్లు నచ్చజెప్పారు. అయినా సమాజ్ వాదీ కార్యకర్తలు నమ్మలేదు. ఈవిఎంలను ట్యాంపర్ చేయడానికి బిజెపి ప్రయత్నిస్తోందని ఆరోపించారు.

# ఫోన్ ట్యాపింగ్ కేసులో సంచలన విషయాలు వెల్లడి



హైదరాబాద్: ఫోన్ ట్యాపింగ్ కేసులో మరిన్ని సంచలన విషయాలు వెలుగు చూశాయి. విచారణ సందర్భంగా రాధాకిషన్ రావు వాంగ్మూలంలో అనేక విషయాలు వెల్లడించారు. బిఆర్‌ఎస్ కు ఇబ్బందిగా తయారైన వ్యక్తులపై నిఘా పెట్టినట్లు తెలిపారు. కుత్బుల్లాపూర్ ఎంఎల్‌ఏతో విభేదాలున్న శంబీపూర్ రాజు పై నిఘా పెట్టినట్లు తెలిపారు. జానా రెడ్డి కుమారుడు రఘువీర్ రెడ్డి, వంశీ కృష్ణ, కవ్వంపల్లి సత్యనారాయణల ఫోన్లు ట్యాప్ చేసినట్లు వెల్లడించారు. బిఆర్‌ఎస్ పార్టీని ట్రోలింగ్ చేసిన వారిని ప్రణీత్ రావు టార్గెట్ చేసినట్లు విచారణలో వెల్లడయింది. కాంగ్రెస్, బిజెపి నేతలకు డబ్బు సాయం చేసిన వారిపై నిఘా పెట్టినట్లు రాధాకిషన్ రావు ఒప్పుకున్నారు. కడియం శ్రీహరి, రాజయ్య విభేదాలపై నిఘా పెట్టామన్నారు. రేవంత్ రెడ్డి, ఆయన కుటుంబ సభ్యులు, ఆర్‌ఎస్. ప్రవీణ్ కుమార్, తీగల కృష్ణా రెడ్డి, తీన్మార్ మల్లన్న, ఈటల రాజేందర్, అర్వింద్ ఫోన్లను ట్యాప్ చేసినట్లు కూడా రాధాకిషన్ రావు వెల్లడించారు.

# తైవాన్‌లో అమెరికా కాంగ్రెస్ బృందం పర్యటన



తైవాన్‌లో పర్యటనకు కాంగ్రెస్ సభ్యులను అమెరికా పంపింది. ఆ బృందం ఇక్కడ రెండు రోజుల పాటు పర్యటించనుంది. తైవాన్ విషయంలో చైనాను హెచ్చరించేలా చర్యలను అమెరికా చేపట్టింది. కొత్త అధ్యక్షుడు లాయ్‌చింగ్‌తో అమెరికా సంబంధాలను బలోపేతం చేసుకొనే దిశగా చర్చలు కూడా జరపనుంది. వాణిజ్యం, ప్రాంతీయ భద్రత, పెట్టుబడులు, పరస్పర ప్రయోజనాలు వంటి అంశాలపై కూడా దృష్టి పెట్టనుంది. ఈ బృందంలో ది హౌస్ పారన్ అఫైర్స్ కమిటీ అధ్యక్షుడు మిషెల్ మెక్‌కౌల్ కూడా సభ్యుడు కావడం విశేషం. ఆయన వెంట రిపబ్లికన్, డెమోక్రాట్ సభ్యులు తైవాన్‌కు చేరుకున్నారు. చైనా విషయంలో ఆయన చాలా కఠినంగా మాట్లాడతారన్న పేరుంది. గత ఏడాది ఆయన తైవాన్ సందర్శించిన వేళ చైనా అధినేత జిన్‌పింగ్‌ను హిట్లర్‌తో పోల్చడం సంచలనం సృష్టించింది. తాజాగా మెక్‌కౌల్ మాట్లాడుతూ “ తమ పర్యటనతో తైవాన్ ప్రజలకు అండగా, అమెరికా ఉందన్న సంకేతాలు చైనా కమ్యూనిస్టు పార్టీకి వెళతాయి. తైవాన్ జలసంధిలో యథాతథ స్థితి కొనసాగేలా తాము పనిచేసేందుకు సిద్ధంగా ఉన్నట్టు తెలుస్తుంది ” అని పేర్కొన్నారు.

# జూన్ 1న ఇండియా కూటమి భేటీ!




న్యూఢిల్లీ: లోక్‌సభ ఎన్నికలలో తమ పనితీరును అంచనా వేసి ఫలితాలకు ముందుగానే తమ వ్యూహాన్ని రూపొందించుకోవడానికి ప్రతిపక్ష ఇండియా కూటమికి చెందిన అగ్రనాయకులు జూన్ 1న సమావేశం అయ్యే అవకాశాలు కనపడుతున్నాయి. ఆఖరి దశ ఎన్నికలు జరుగుతున్న రోజునే జూన్ 1న మధ్యాహ్నం ఢిల్లీలో కూటమికి చెందిన అగ్రనేతలు సమావేశమయ్యే అవకాశాలు ఉన్నట్లు వర్గాలు వెల్లడించాయి. ఏడు దశల ఎన్నికలలో తమ పనితీరును విశ్లేషించుకుని, జూన్ 4న ఫలితాలకు ముందుగానే తాము అనుసరించాల్సిన వ్యూహాన్ని గురించి వారు చర్యించనున్నట్లు వర్గాలు తెలిపాయి. కేంద్రంలో ఎన్‌డిఎ ప్రభుత్వం తిరిగి అధికారంలోకి రాకుండా నిలువరించగలమని, సొంతంగా తామే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామని ప్రతిపక్ష కూటమి భావిస్తున్నట్లు వారు చెప్పారు. జూన్ 1న జరిగే సమావేశాన్ని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే ఏర్పాటు చేస్తున్నారని వర్గాలు తెలిపాయి. ఎన్నికల తర్వాత ఆమే మూడోసారి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తున్నామని ప్రధాని నరేంద్ర మోడీ సారథ్యంలోని అధికార కూటమి కూడా ధీమా వ్యక్తం చేస్తోంది. ఇండియా కూటమి ఏర్పాటు చేసేందుకు 28 ప్రతిపక్ష పార్టీలు జతకట్టాయి. అయితే నితిష్ కుమార్ సారథ్యంలోని జనతా దళ్(యు), రాష్ట్రీయ లోక్ దళ్ తదనంతరం ఎన్‌డిఎలో చేరిపోయాయి.

# ప్రధాని మోడీ హెచ్‌పి శ్రేయోభిలాషి కారు : ప్రియాంక గాంధీ



న్యూఢిల్లీ: కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ వాద్రా సోమవారం బిజెపిపైన, ప్రధాని నరేంద్ర మోడీపైన తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన ప్రభుత్వం ‘కూల్చివేత’కు ప్రయత్నించిన ప్రధాని మోడీ హిమాచల్ ప్రదేశ్ శ్రేయోభిలాషి కారు అని ప్రియాంక అన్నారు. చాంబా పట్టణంలో చారిత్రక చౌగన్‌లో ఒక ఎన్నికల ర్యాలీలో ప్రియాంక ప్రసంగిస్తూ, ఎన్నికైన ప్రభుత్వాన్ని ధన బలం ఉపయోగించి ఎంఎల్‌ఎల కొనుగోలు ద్వారా కూల్చేందుకు ప్రధాని ప్రయత్నించారని ఆరోపించారు.‘మనం కోరే నిజాయతీ రాజకీయాలు ఇవేనా’ అని ఆమె అడిగారు. అవినీతి పద్ధతులకు పాల్పడైనా సరే నయానా భయాన అధికారాన్ని నిలబెట్టుకోవాలని ప్రధాని మోడీ, బిజెపి నేతలు అనుకున్నారని కూడా ఆమె ఆరోపించారు. అటువంటి పద్ధతుల ఫలితమే అగ్నివీర్ పథకం అని ఆమె అన్నారు. ప్రధాని మోడీ హిమాచల్, చాంబా ప్రజలతో ‘సంబంధం కోల్పోయారు’ అని కూడా ప్రియాంక విమర్శించారు. 2003 వరద విపత్తు సమయంలో ఆయన ఒక పర్యాటకుడుగా మాత్రమే రాష్ట్రాన్ని సందర్శించారని, సాయం అందించలేదని ఆమె ఆరోపించారు. మోడీ హిమాచల్‌ను తన రెండవ ఇంటిగా పేర్కొన్నప్పటికీ నిరుడు హిమాచల్‌లో వర్షాకాలంలో విపత్తు సమయంలో బిజెపి ఎటువంటి సాయమూ కల్పించలేదని ఆమె ఆక్షేపించారు. అందుకు విరుద్ధంగా కాంగ్రెస్ నాయకులు రాష్ట్రంలో మకాం వేసి, ప్రజల బాధ పంచుకున్నారని, సహాయం అందజేశారని ఆమె తెలిపారు. అధిక నిరుద్యోగిత రేటుకు, ప్రభుత్వ రంగంలో ఖాళీలకు బిజెపి లోపభూయిష్ట విధానాల కారణం అని ప్రియాంక పేర్కొన్నారు. మోడీ కోటీశ్వరుల మిత్రులను మాత్రమే బిజెపి ‘ఇష్టపడింది’ అనిఆమె ఆరోపించారు. ‘బిజెపి హయాంలో రైతులు తమ పంటలకు గిట్టుబాటు ధర పొందడం లేదు, ఉద్యోగం లేని యువజనుల సంఖ్య70 ఏళ్లలో అత్యధికం, నిత్యావసర వస్తువుల ధరలు మిన్నంటుతున్నాయి. కానీ ప్రధాని నోటి నుంచి నిరుద్యోగిత, ద్రవ్యోల్బణం వంటి మాటలను మీరు వినరు’ అని ప్రియాంక అన్నారు. ప్రజలను సాధికారులను చేయడానికి బదులు బిజెపి ప్రభుత్వం సమాజాన్ని బలహీనం చేయజూసిందని ప్రియాంక ఆరోపించారు.

# బిజెపి పిటిషన్‌ను తిరస్కరించిన సుప్రీం కోర్టు

న్యూఢిల్లీ: ఈ నెల ప్రారంభంలో బిజెపి తృణమూల్ కాంగ్రెస్‌ను అవినీతిపరులుగా, హిందువులకు వ్యతిరేకమైనదిగా చిత్రీకరిస్తూ కనీసం 4 దినపత్రికలలో ప్రకటనలు ప్రచురించింది. లోక్ సభ ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించేలా ఎలాంటి ప్రకటనలను ప్రచురించకూడదని సింగిల్ జడ్జి ఇచ్చిన తీర్పుపై జోక్యం చేసుకోవడానికి నిరాకరించిన కలకత్తా హైకోర్టు ఆదేశాలపై భారతీయ జనతా పార్టీ (బిజెపి) దాఖలు చేసిన పిటిషన్‌ను స్వీకరించడానికి సుప్రీంకోర్టు సోమవారం నిరాకరించింది. హైకోర్టు ఉత్తర్వుల్లో జోక్యం చేసుకోవడానికి న్యాయమూర్తులు జెకె. మహేశ్వరి, కెవి. విశ్వనాథన్‌లతో కూడిన వెకేషన్ బెంచ్ నిరాకరించింది. “ప్రాథమిక సాక్ష్యాధారాల (ప్రైమా ఫేసీ) దృష్ట్యా ప్రకటన అవమానకరమైనది” అని బెంచ్ పేర్కొంది. మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ రాజకీయ పార్టీలు, నాయకులు, అభ్యర్థులు ధృవీకరించని ఆరోపణల ఆధారంగా తమ ప్రత్యర్థులను విమర్శించడాన్ని నిషేధిస్తుంది.

# మోడీ ముజ్రా డాన్స్ వ్యాఖ్యలపై ఖర్గే ఆగ్రహం

సాసారామ్ : ప్రధాన మంత్రి నరేంద్రమోడీ విపక్ష నేతలను ఉ ద్దేశించి చేసిన ‘ముజ్రా ’ డాన్స్ వ్యాఖ్యలపై కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. బీహార్ ప్రజలను మోడీ అవమానిస్తున్నారని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ నేత, మహాఘట్ బంధన్ అభ్యర్థి మనోజ్‌కుమార్ తరఫున బీహార్ లోని సాసారామ్ లోక్‌సభ నియోజక వర్గంలో ఆదివారం జరిగిన ఎన్నికల ప్రచార సభలో ఖర్గే మాట్లాడుతూ , ముజ్రా డాన్స్ ఇక్కడే జరిగినట్టు ప్రధాని మాట్లాడడం బీహార్ ప్రజలను మోడీ అవమానించడమేనని వ్యాఖ్యానించారు. శుక్రవారం నాడు బీహార్‌లో జరిగిన ఎన్నికల ర్యాలీలో మోడీ ముజ్రా వ్యాఖ్యలు చేశారు. ప్రధాని మోడీ తనను తాను ఒక మాస్టర్ (తీస్మార్‌ఖాన్ ) అనుకుంటున్నారని, చాలా తప్పుడు అభిప్రాయంలో ఆయన ఉన్నారని, ప్రజలే మాస్టర్లని, ఆయన ఒక నియంత అని ఖర్గే విమర్శలు గుప్పించారు. మోడీ మూడోసారి ప్రధాన మంత్రి అయితే ప్రజల గొంతు అణచి వేస్తారని హెచ్చరించారు. ఈ ఎన్నికలు ప్రజలకు , మోడీకి మధ్య జరుగుతున్న ఎన్నికలని, రాహుల్‌కు మోడీకి మధ్య జరుగుతున్న ఎన్నికలు ఎంతమాత్రం కావని, ఖర్గే తెలిపారు. ప్రధాని సంపన్నులను అక్కున చేర్చుకుంటారే కానీ పేద ప్రజలను కాదని అన్నారు.




బీహార్ లోని సాసారామ్ , నలందా, పాట్నా, సాహిబ్, పాటలీపుత్ర , ఆగ్రా, బక్సర్, కరకాట్, జెహ్నాబాద్ లోక్‌సభ నియోజక వర్గాల్లో జూన్ 1న ఏడవ విడత ఎన్నికల్లో భాగంగా పోలింగ్ జరగనుంది.

Printed, Published and owned by **VISHWANATH V**, Printed at S A Printers D No 3 92 Shed No 2, Sy No 45 and 49, Sadashiv Nagar Narapally Village, Ghatkesar Mandal, Medchal - Malkajgiri District, Telangana - 501301.
and Published from D.No. 5-87, Near Gandhi Statue, Aliyabad, Shamirpet (M) - 500 078, Medchal-Malkajgiri District, Telangana State.
Editor : **VISHWANATH V**, **RNI Regd. No. TELTEL/2023/86207**, Phone No. 8977598262, Email Id : reportervishwanath@gmail.com